జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 06 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 271 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:27 AM , సూర్యాస్తమయం : 05:53 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణ

**బతుకమ్మకుంట కేసులో హైకోర్టు విచారణ**

**హైదరాబాద్,డిసెంబర్5(ప్రజాజ్యోతి):** హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పారు. బతుకమ్మకుంట కేసు విచారణలో భాగంగా ఆయన హాజరయ్యారు. ఈ కేసులో హైడ్రాపై ఎ.సుధాకర్‌రెడ్డి

మిగతా1 2లో..

## హెల్త్ వర్సిటీ ఇంచార్జ్ వీసీగా రమేష్ రెడ్డి

**ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్,డిసెంబర్5(ప్రజాజ్యోతి):** కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఇంచార్జ్ వీసీగా డా. రమేష్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య

మిగతా 2లో..



# భారత్‌తో బంధం బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
- అణువిద్యుత్, తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలిసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్

**న్యూఢిల్లీ,డిసెంబర్5(ప్రజాజ్యోతి):** టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి

మిగతా 12లో..

## భారత్, రష్యాల శాంతిమార్గం

- భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే
- దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,డిసెంబర్5(ప్రజాజ్యోతి):** శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా

మిగతా 12లో..

## పుతిన్‌కు రాష్ట్రపతి విందు

- ఆహ్వానం అందని కాంగ్రెస్
- అనూహ్యంగా శశిథరూర్‌కు ఆహ్వానం



**న్యూఢిల్లీ,డిసెంబర్5(ప్రజాజ్యోతి):** రెండ్రోజుల భారత్ పర్యటనలో ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విందు ఇవ్వనున్న క్రమంలో కాంగ్రెస్‌కు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు కానీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీకి కానీ ఆహ్వానం దక్కలేదు. అయితే ఇందుకు భిన్నంగా ఆ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌కు మాత్రం ఆహ్వానం లభించింది. పార్టీ

మిగతా 12లో..

"తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా! నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. రాష్ట్రానికి కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుంది. మీ ఆశీర్వాదం ఇలాగే ఉండాలి.." - ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి



# ఢిల్లీనైనా ఢీ కొడుతా!

- రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా
- ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా
- నిధులు, అనుమతులకోసం సీఎంగా నా బాధ్యత
- నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది
- నర్సంపేట సభలో సీఎం సంచలన వ్యాఖ్యలు



**వరంగల్,డిసెంబర్5(ప్రజాజ్యోతి):** ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా

మిగతా 12లో..

## గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలి


**సందేశం పంపిన సోనియాగాంధీ**

**న్యూఢిల్లీ,డిసెంబర్5(ప్రజాజ్యోతి):** తెలంగాణ అభివృద్ధిలో రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కీలక పాత్ర పోషించ నుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సోనియాగాంధీ సందేశం పంపించారు. డిసెంబర్ 8,9

మిగతా 2లో..

# రంగంలోకి దిగిన కేంద్రప్రభుత్వం

- ఇండిగో సంక్షోభంపై దర్యాప్తునకు ఆదేశం
- సర్వీసుల పునరుద్దరణకు తక్షణ చర్యలు
- కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు
- శంషాబాద్ విమనాశ్రయంలో ఆందోళన
- విమానాల రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం



**న్యూఢిల్లీ,డిసెంబర్5(ప్రజాజ్యోతి):** ఇండిగో సంక్షోభంపై విచారణకు కేంద్రం ఆదేశించింది. సంక్షోభం నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు వెంటనే కేంద్రం రంగంలోకి దిగింది. నిర్వహణా పరమైన లోపాల కారణంగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దాంతో వేలాది మంది ప్రయాణికులు అవస్థలు పడుతుండగా.. ఈ గందరగోళం ఇప్పుడప్పుడే కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం రంగంలోకి దిగింది. శుక్రవారం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది.

మిగతా 2లో..

# సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం

- రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాం
- బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధిని గాలికి వదిలేశారు
- ఫ్రామ్‌హౌజ్‌లు కట్టుకుని వేలకోట్లు వెనకేసుకున్నారు
- వరివేస్తే ఉరి అని రైతులను బెదరించారు
- రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం
- 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం
- ఉచిత విద్యుత్‌కు పేటెంట్ కాంగ్రెస్ మాత్రమే
- హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ది చేస్తున్నాం
- ప్రజాపాలన విజయోత్సవ సభలో సిఎం రేవంత్ రెడ్డి
- నర్సంపేటలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వరంగల్,డిసెంబర్5(ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా గత పదేళ్లలో భారీగా ఆస్తులు సంపాదించారు.. కానీ ఈ ప్రాంతం అభివృద్ధిని గాలికి వదిలేశారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం.. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ.. వరికి ప్రోత్సాహకాలిచ్చామని తెలిపారు. సన్న వడ్డుల పండిస్తే 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్ పేటెంట్ మా పార్టీదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలకులు ఫాంహౌస్ లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు.. ఉద్యమగడ్డ వరంగల్ కు మాత్రం ఏమీ ఇవ్వలేదని

మిగతా 12లో..

## ఎసిబికి చిక్కిన లంచగొండి అడిషనల్ కలెక్టర్

**60వేల లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**హన్మకొండ,డిసెంబర్5(ప్రజాజ్యోతి):** లంచం తీసుకోవడం నేరం అని అవగాహన కల్పించాల్సిన అధికారులే లంచాలకు ఆశపడుతున్నారు. లంచగొండి ఉద్యోగులను ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరు అధికారుల్లో మాత్రం మార్పురావడం లేదు. తాజాగా హనుమకొండ అడిషనల్ కలెక్టర్

మిగతా 2లో..

## హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ**

**హైదరాబాద్,డిసెంబర్5(ప్రజాజ్యోతి):** హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను

మిగతా 2లో..



# పోటీపరీక్షలకు సిద్ధంకండి

**త్వరలోనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తాం**
**నిరుద్యోగులకు సీఎం రేవంత్ కీలక సూచన**

**వరంగల్,డిసెంబర్5(ప్రజాజ్యోతి):** నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని.. త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని చెప్పారు. పంచాయితీ ఎన్నికల కోసం చదువుకున్న యువత సమయం

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఓట్ల రాజకీయంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ!

సమాజాం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరినప్పుడు సంతాపం తెలియచేయడం..తరవాత మర్చిపోవడం షరమామూలుగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పాలనలో కొత్తదనం కనిపించడంలేదు. భవిష్యత్ నిర్మాణం దిశగా వారి ఆలోచనలు లేవు. అధికారం ఉందికదాని ప్రజాధానం వృధాగా ఖర్చు చేస్తున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కుప్పలు పెడుతున్నారు. కెసిఆర్, జగన్ బాటలోనే రేవంత్, చంద్రబాబు నాయుడుల పాలన సాగుతోంది. ఉట్టి కెగరలేనమ్మ ఆకాశానికి ఎగిరిందన్న రీతిలో పాలకుల తీరు ఉంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ గ్రామాల్లో ప్రధానంగా కోతల బెడద విపరీతంగా ఉంది. గత సిఎం కెసిఆర్ కోతులు వాపస్ పోవాలె అని నినాదం ఇచ్చారు. అది అక్కడికే ఆగిపోయింది. కోతులుకూడా కెసిఆర్వి కోతలే అనుకున్నాయేమో గ్రామాలు వదలడం లేదు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కల బారిన పడి ఓ మూగబాలుడు ఆస్పత్రి పాలయ్యాడు. వీటిని నిరోధించే కార్యక్రమం చేపట్టడం లేదు. కోతుల కారణంగా తెలంగాణ పల్లెల్లో జనజీవనం తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు నాశనం అవుతున్నాయి. ఇళ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. ప్రజలపై పడి రక్కుతున్నాయి. దీంతో ప్రతి ఇల్లూ ఓ జైలులాగా తయారయ్యింది. ఇంటికి గేట్లు పెట్టుకుని ప్రజలు తాళాలు వేసుకుంటున్నారు. తినడానికి గతిలేని వారు కూడా ఇంటికో గేటు పెట్టుకోవడం తప్పనిసరి అయ్యింది. తాజాగా ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్సభలో ప్రస్తావించారు. తెలంగాణతో పాటు దేశం యావత్తూ సమస్య ఉందన్నారు. దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని, కోతుల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఆయన అధికారపార్టీ ఎంపి అయినా చెవిటివాడి ముందు శంఖం పూరించినట్లే. దీనిపై స్పందిస్తారని అనుకోవడానికి లేదు. ఎందుకంటే పార్లమెంట్ ఆవరణలోకి కుక్కతో వచ్చారని కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరిపై అధికార పార్టీ ఎంపి జగదాంబికాపాల్ రచ్చ చేశారు. ఇలాంటివి చేయడం సులభమే కానీ..వీధి కుక్కల బెడదను తప్పించే ప్రయత్నం మాత్రం చేయరు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు పేరుతో వందలకోట్లు తగలేస్తున్నారు. ఉచిత బస్సు బదులు టిక్కెట్ల రేట్లు తగ్గించి, రోడ్లు వేసి, బస్ సర్వీసులను పెంచితే ప్రజలందరికీ ఉపయోగం. ఇవన్నీ ఎందుకు చర్చించాల్సి వస్తోందంటే సామాజిక సమస్యలపై ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంటున్నాయి. గ్రామాల్లో కోతులు నిర్మూలించే వారికే ఓటు వేస్తామని పలు గ్రామాల్లో ప్రకటనలు చేస్తున్నారు. పోస్టర్లు అంటిస్తున్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు. దీనిగురించి ఆలోచించాలి. ఇదొక్కటే కాదు..ఉచితాలపై ఆలోచించాలి. సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న ఉచిత పథకాలపై ఆలోచన చేయాలి. లేకుంటే దేశం అధోగతి పాలు కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీపడి అమలు చేసే ఉచిత పథకాల వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని గుర్తించాలి. అప్పులు చేసి ఉచిత పథకాలను అమలు చేయడం మంచిది కాదని వీరు గుర్తించడం లేదు. ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా దండగమారి ఖర్చులు కూడా తగ్గించాలి. హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల ఖర్చులు కూడా వేలకోట్లల్లో ఉంటున్నాయి. రాజకీయ నాయకులు తమ పర్యటనలు, వ్యక్తిగత ఖర్చులు చూస్తే గుండె గుభేల్ మంటోంది. మాజీ సిఎం కెసిఆర్ ఐటి రిటర్న్లు కూడా ప్రభుత్వ డబ్బులతోనే వెళ్లదీసారు. అసెంబ్లీకి రాకున్నా జగన్,కెసిఆర్ లక్షల్లో జీతాలు పొందుతున్నారు. నిజానికి ఇవన్నీ తగ్గించు కోవాల్సిందే. ప్రజలనుకూడా ఉచిత పథకాలతో సోమరిపోతులను తయారుచేయడం తప్ప మరోటి కాదు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అభివృద్ధికి సూచిక కానేకాదు. ఈ పథకాన్ని అమలుచేయాలని మహిళలెవరూ కోరలేదు. దీనిని గొప్పగా ప్రకటించుకుని ఇన్ని వందల కోట్లు ఆర్టీసికి కట్టామని చెప్పు కోవడం సిగ్గుచేటు. అర్హులైన పేదవారి అభివృద్ధికి ప్రభుత్వాలు నిర్మాణాత్మకమైన సహాయ సహకారాలు అందించడంలో తప్పులేదు. అయితే ప్రజలను సోమరిపోతులుగా మార్చే ఉచిత పథకాలు ప్రగతిని దెబ్బతీస్తాయి. ఉచిత పథకాల వల్ల అనర్హులు సైతం వాటిని పొందడం ఎలా అని చూస్తున్నారు. తప్పుడు మార్గాలు అవలంబించి తమ పేర్లు పథకాల్లో ఉండేలా పైరవీలు చేస్తున్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఒరిగేదమి లేదు. ఆ డబ్బులను రోడ్లు బాగు చేయడానికి, బస్ టిక్కెట్ రేట్లను తగ్గించి, సర్వీసులను పెంచడానికి ఉపయోగిస్తే బాగుండేది. చార్జీ చెల్లించి ప్రయాణం చేయలేని వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు, మహిళలకు ఈ సౌకర్యం కల్పిస్తే అభ్యంతరం ఉండదు. కానీ అందరినీ ఒకే గాటన కట్టి అమలు చేయడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగులైన స్త్రీలు, ఆర్థికంగా ఉన్న స్త్రీలు ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనవసర ప్రయాణాలు పెరిగాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంత నష్టం కలిగినా ఫరవాలేదు, మా పార్టీ ఎన్నికల్లో గెలవాలనే దుర్నీతిని రాజకీయ పార్టీలు అనుసరించి, ఉచిత పథకాలను అమలు చేస్తున్నాయి. వృద్దాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్ల విషయంలో అనేక అవకతవకలు బయటపడు తున్నాయి. వాస్తవిక వయసును తగ్గించి, బోగస్ ఆధార కార్డులు పొంది, వృద్దాప్య పింఛన్లు పొందుతున్న కేసులు ఎన్నో ఉన్నాయి. అంగవైకల్యం లేకపోయినా, డాక్టర్లను మేనేజ్ చేసి అనేకమంది వికలాంగుల పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక రేషన్ కార్డులు, బియ్యం జనాభాను మించి అమలు అవుతున్నాయి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేసే బియ్యం మాఫీయాలకు ఆదాయ వనరుగా మారింది. ఎపిలో పోర్టు నుంచి టన్నులకొద్దీ బియ్యం తరలినట్లు ప్రభుత్వమే గుర్తించింది. ప్రభుత్వం కిలో బియ్యానికి 42 రూపాయలు ఖర్చు చేస్తోంది. రేషన్ బియ్యం తినడానికి ఇష్టపడని ప్రజలు కేజీ 12 రూపాయల వంతున బయట అమ్ముకుంటున్నారు. వేల కోట్ల రూపాయలు ప్రజాధనం ఇలా వృథా అయిపోతోంది. ఈ విషయంలో పత్రికలు గానీ, రాజకీయ నాయకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గానీ, జాతీయవాద సంస్థల నాయకులు గానీ చర్చించడం లేదు. ఎక్కడ తమ ఓట్లు పోతాయో అన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే విపక్షంలో ఉన్నవారు సైతం ఉచిత పథకాలు మరిన్ని అమలుకు పట్టుబడుతున్నారు. ఉచిత పథకాలకు ఖర్చు చేసే ధనాన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే రాష్ట్రాలు బాగుపడతాయి. విద్య,వైద్యరంగాలకు ఖర్చు చేయాలి. రోడ్లు అభివృద్ది చేయాలి. కొతులు, కుక్కులను తరిమేందుకు ఉపయోగించాలి. దోమల నివారణకు ఉపయోగిం చాలి. చెత్త వేయకుండా నిరోధించాలి. ఇలా దీర్ఘకాలిక ప్రయోజనాలు నెరవేరుతాయి. అప్పుడే రాష్ట్రలు స్వయంశక్తితో ముందుకు సాగుతాయి. ఇందుకోసం ప్రజలే నడుం బిగించాలి.

## ఎసిబికి చిక్కిన లంచగొండి అడిషనల్ కలెక్టర్

మొదటిపేజీ తరువాయి..

ఏసీబీకి పట్టుబడ్డారు. రూ. 60 వేలు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు. హనుమకొండ అదనపు కలెక్టర్, జిల్లా ఇన్‌ఛార్జి విద్యాశాఖ అధికారి వెంకట్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన రూ.60,000 లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. విద్యాశాఖ వ్యవహారానికి సంబంధించి ఈ లంచం తీసుకున్నట్లు సమాచారం. వెంకట్ రెడ్డితో పాటు మరో ఉద్యోగిని కూడా ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. ఇంకా హనుమకొండ కలెక్టరేట్లో ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు. హనుమకొండ కలెక్టరేట్ లో రైడ్స్ చేసిన ఏసీబీ అధికారులు.. ఓ ప్రైవేట్ స్కూల్ రెన్యువల్ చేసేందుకు సంస్థ యాజమన్యం నుంచి లంచం తీసుకుంటున్న సమయంలో హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. వెంకట్ రెడ్డి ప్రస్తుత హనుమకొండ డీఈవోగా కూడా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రైవేట్ స్కూల్ రెన్యువల్ కోసం లంచం డిమాండ్ చేసి రూ. 60 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. సుమారు వంద కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేశారు. అక్రమాస్తుల కేసులో ఏసీబీ ఆయనపై పలు కేసులు నమోదు చేశారు ఏసీబీ అధికారులు. లంచం తీసుకునే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# రంగంలోకి దిగిన కేంద్రప్రభుత్వం



మొదటిపేజీ తరువాయి..

బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా ఈ విచారణలో భాగంగా అధికారులు సిఫార్సులు చేయనున్నారు. ఇక ప్రస్తుత పరిస్థితులపై పౌరవిమానయాన శాఖ నిరంతరం సమీక్ష జరుపుతోంది. విమాన కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రయాణికులకు ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందించేలా 24/7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. విమానయాన సంస్థలతో సమన్వయం, ప్రస్తుత సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో దీనిని అందుబాటులోకి తెచ్చారు. కంట్రోల్ రూమ్‌కు కాల్ చేయాల్సిన నంబర్లు 011-24610843, 011-24693963, 096503-91859 అని తెలిపింది. ఈ క్రమంలో ఇండిగో సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు నిర్ణయించినట్టు తెలిపింది. సంక్షోభానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. గత నాలుగైదు రోజులుగా ఇండిగో విమాన సర్వీసుల సామూహిక రద్దుతో తలెత్తిన సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర విమానయాన శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండిగో సర్వీసుల్లో ఎక్కడ పొరపాటు జరిగింది, ఇందుకు బాధ్యులెవరనేది దర్యాప్తులో గుర్తించి, అవరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. భవిష్యత్తుల్లో ఇలాంటి అంతరాయాలు తలెత్తకుండా, ప్రయాణికులకు కష్టం కలకుండా చూస్తామని వివరించింది. ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, పేషెంట్లు, ఇతరులు అ÷–జ్గ÷ంట్ అవసరాల కోసం ప్రయాణాలు సాగిస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సి ఉంటుందని పేర్కొంది.గ ÷÷–లట్ సర్వీసులు శనివారం నుంచి తిరిగి ప్రారంభమవుతాయని అంచనా వేస్తున్నామని, మూడు రోజుల్లోగా పూర్తిగా పునరుద్ధిస్తామని తెలిపింది.కాగా, నలుగురు సభ్యులతో కూడిన దర్యాప్తు కమిటీని కేంద్రం పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో ఫ్లైట్స్‌కు కలిగిన తీవ్ర అంతరాయం, ఇందుకు దారితీసిన పరిస్థితులపై కమిటీ దర్యాప్తు చేసి నివేదికను 15 రోజుల్లోగా సమర్పించనుంది. ఇండిగో విమానాల రాకపోకలను నిలిపేయడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం 92 విమానాలు రద్దు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇందులో శంషాబాద్‌కు రావాల్సినవి 43, ఇక్కడి నుంచి వెళ్లాల్సినవి 49 ఉన్నాయి. ముందుగా బుక్ చేసుకున్న సర్వీసుల రద్దుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్‌ఇన్ అయిన తర్వాత రద్దు సమాచారం ఇవ్వడంపై నిరసన తెలిపారు. మరోవైపు విశాఖ నుంచి 8 ఇండిగో విమాన సర్వీసులు రద్దు చేశారు. వీటిలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్‌కు వెళ్లాల్సినవి ఉన్నాయి. ఏపీ మంత్రి పార్థసారథి జోక్యంతో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమాన సదుపాయాన్ని కల్పించారు. అంతకుముందు విజయవాడ వెళ్లేందుకు శంషాబాద్‌లో ఇండిగో విమానం కోసం పార్థసారథి వేచి ఉన్నారు. అయ్యప్ప భక్తులు ప్రయాణించే విమానం ఆలస్యంపై అడిగి తెలుసుకున్నారు. వారి ఆందోళనను గమనించి స్వయంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌తో మాట్లాడారు. శబరిమలకు విమాన సర్వీసు ఏర్పాటు చేయించారు. విజయవాడకు వెళ్లాల్సిన విమానం మిస్ కావడంతో మంత్రి పార్థసారథి రోడ్డు మార్గంలో బయలుదేరారు. తమకోసం శ్రమపడి ప్రయాణ సదుపాయం కల్పించిన ఆయనకు అయ్యప్ప భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఇకపోతే దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమానాల రద్దు పరంపర కొనసాగుతున్నది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలతో వరుసగా మూడో రోజూ పెద్ద సంఖ్యలో సర్వీసులు నిలిచిపోయాయి. శుక్రవారం మొత్తం 500కుపైగా విమానాలను సంస్థ రద్దు చేసింది. దీంతో ఎయిర్‌పోర్టుల్లో ఇండిగో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బోర్డింగ్ ప్రక్రియ ముగిసి 12 గంటలవుతున్నా తాము వెళ్లాల్సిన విమానానికి సంబంధించిన ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఆందోళనకు దిగుతున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో అయ్యప్ప స్వాముల నిరసనతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సిన విమానం 12 గంటల పాటు ఆలస్యం కావడంతో అయ్యప్పలు ఆందోళనకు దిగారు. ఇండిగో విమానం గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సి ఉంది. ఈ విమానంలో వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు సాయంత్రమే శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అయితే, విమానం శుక్రవారం ఉదయానికి కూడా బయలుదేరకపోవడంతో వారు ఆందోళనకు దిగారు. బోర్డింగ్ గేటుకు అడ్డంగా బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 12 గంటలుగా తాము విమానాశ్రయంలోనే ఉన్నామని, విమానం గురించి తమకు సమాచారం ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. కాగా, ఇండిగో విమానాల రద్దు కారణంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు, మూడు రోజులుగా విమానా సర్వీసులు లేకపోవడంతో ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు.

## హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

మొదటిపేజీ తరువాయి..

సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లై ÷ల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

# పోటీపరీక్షలకు సిద్ధంకండి

మొదటిపేజీ తరువాయి..



వృధా చేసుకోవద్దని సూచించారు. రాజకీయాలు ఎప్పుడైనా చేయొచ్చని.. వయోపరిమితి దాటితే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించుకోవాలని.. చదువుకుంటేనే మీ పిల్లలు.. కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.508 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. వరంగల్ పర్యటనకు వస్తే స్ఫూర్తి కలుగుతుందన్నారు. పోరాట యోధుల స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నామని.. కానీ గత పాలకులు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నరు.. కార్లు కొన్నారు.. పదేండ్లు పాలించిన వాళ్లే ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలకు పదేండ్లలో ఏమీ రాలేదన్నారు. వరి వేస్తే ఉరి అని ఆనాడు కేసీఆర్ అన్నారు.. కానీ మేం సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దుక్కిదున్నే ప్రతి రైతుకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని.. ఉచిత కరెంట్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు. రెండేండ్ల క్రితం గడీలను కూల్చి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని.. పదేండ్లు దోచుకున్న వారి గడీలకు కరెంటు పీకేశామన్నారు. మార్చి 31లోపు వరంగల్ ఎయిర్ పోర్టు పనులు స్టార్ట్ చేస్తామని తెలిపారు. ఈ నెలాఖరులోపు మమునూరు ఎయిర్ పోర్టు భూసేకరణ పూర్తి అవుతుందని చెప్పారు. పదేళ్లలో కేసీఆర్ ఒక్కరోజైనా వరంగల్ ఎయిర్ పోర్టు గురించి ఆలోచించాడా అని ప్రశ్నించారు. విదేశాలలో చదువుకున్నామని పొడుగుపోడుగు మాటలు చెప్పే వాళ్లకు తెలంగాణలో రెండవ ఎయిర్ పోర్టు తేవాలనే సోయి ఎందుకు లేదని నిలదీశారు.

## ఈ సంక్షోభం మరో పదిరోజులు

### అసౌకర్యానికి క్షమించండి

### ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ వీడియో ప్రకటన

న్యూఢిల్లీ,డిసెంబర్5(ప్రజాజ్యోతి): ఇండిగో విమాన సర్వీసుల్లో తీవ్ర అంతరాయం కొనసాగుతూనే ఉంది. మరో పదిరోజుల వరకు ఈ వెతలు తప్పవని ఆ సంస్థ ప్రకటించింది. ఈ మేరకు ఓ వీడియో సందేశం విడుదలయ్యింది. శుక్రవారం వెయ్యికి పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఈ క్రమంలో సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ మరోసారి స్పందిస్తూ.. ప్రయాణికులకు కలుగుతోన్న అసౌకర్యానికి క్షమాపణ చెప్పారు. శనివారం ఈ సంఖ్య వెయ్యి కన్నా తక్కువ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిసెంబర్ 10-15 మధ్య కాలంలో పరిస్థితులు సాధారణ స్థాయికి వచ్చే అవకాశం ఉందని పేర్కొంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. గత కొన్ని రోజులుగా తీసుకుంటున్న ముందస్తు చర్యలు సరిపోవడం లేదని రుజువైంది. అందుకే.. అన్ని వ్యవస్థలు, షెడ్యూల్‌లను రీబూట్ చేయాలని నిర్ణయించాం. ఫలితంగా నేడు భారీ సంఖ్యలో విమాన సర్వీసులు రద్దయ్యాయి. రేపటి నుంచి పరిస్థితులు మెరుగుపడాలంటే ఈ చర్యలు తప్పనిసరి. దీంతో శనివారం 1000 కన్నా తక్కువ సర్వీసులు రద్దవుతాయని అంచనా వేస్తున్నాం. ఎఫ్‌డీటీఎల్ విషయంలో డీజీసీఏ తీసుకున్న ఉపశమన చర్యలు చాలా దోహదపడ్డాయని పీటర్ ఎల్బర్స్ పేర్కొన్నారు. ఇండిగో నిత్యం దాదాపు 2300 జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులను నడుపుతోంది. కొన్ని రోజులుగా వందల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దుకాగా.. శుక్రవారం ఆ సంఖ్య వెయ్యి దాటినట్లు అంచనా. సాంకేతిక లోపాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, షెడ్యూల్ మార్పులు, అప్‌డేట్ చేసిన సిబ్బంది రోస్టరింగ్ నియమాల అమలు వంటి అంశాలు ఈ సంక్షోభానికి కారణాలుగా తెలుస్తున్నాయి.

## హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణ

మొదటిపేజీ తరువాయి..

అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈక్రమంలో న్యాయస్థానం ఆదేశాలతో రంగనాథ్ శుక్రవారం కోర్టుకు వచ్చారు. గతంలోనే హాజరు కావాల్సి ఉండగా హాజరు కాలేదు. దీంతో హైకోర్టు తీవ్రంగా పరిగణించి ఆదేశాలు జారీచేసింది. దీంతో ఆయన హాజరయ్యారు. హైదరాబాద్ బతుకమ్మకుంట పరిధిలోని ప్రైవేటు స్థలానికి సంబంధించి యథాతథస్థితిని కొనసాగించాలని జూన్ 12న ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలంటూ సుధాకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అక్టోబరు 31న విచారించిన హైకోర్టు.. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో నవంబరు 27న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే బాచుపల్లిలో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని.. మినహాయింపు కోరుతూ రంగనాథ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావులతో కూడిన ధర్మాసనం నవంబర్ 27న విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది స్వరూప్ ఊరిళ్ల వాదనలు వినిపిస్తూ తప్పనిసరి అధికారిక విధులతోపాటు, తన హాజరుతో కోర్టును ఇబ్బంది పెట్టరాదన్న కారణంగా మినహాయింపు కోరుతున్నారనగా ధర్మాసనం తీవ్రంగా స్పందిస్తూ ఆయన కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలియజేస్తున్నామని వ్యాఖ్యానించింది. కోర్టు తలచుకుంటే ధిక్కరణను ఎదుర్కొంటున్న కమిషనర్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులో నిలబెట్టగలదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించింది. హాజరు మినహాయింపునకు నిరాకరిస్తూ కమిషనర్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది. ఈక్రమంలో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా హైకోర్టు ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు.

## హెల్త్ వర్సిటీ ఇంచార్జ్ వీసీగా రమేష్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా ఉత్తర్వులు జారీ చేశారు. రమేష్ రెడ్డి ప్రస్తుతం యాదాద్రి భువనగిరి ప్రభుత్వ మెడికల్ కాలేజీకి



ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నారు.గతంలో డీఎంఈగా పని చేసిన విషయం తెలిసిందే. కాగా,అక్రమమార్గంలో విద్యార్థులను పాస్ చేశారని ఆరోపణలు రావడంతో విజిలెన్స్ విచారణ కొనసాగుతున్న క్రమంలో నందకుమార్‌రెడ్డి వీసీ పదవికి రాజీనామా చేశారు. ఐదుగురు విద్యార్థులు అక్రమ మార్గంలో పాస్ అయ్యారని వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతున్నది. ఇలాంటి నాటకీయ పరిణామాల మధ్య డాక్టర్ రమేష్ రెడ్డిని ఈ నియామకం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.


## గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలి

మొదటిపేజీ తరువాయి..

తేదీల్లో సమ్మిట్ జరుగనుంది. ఇటీవలే సిఎం రేవంత్ కాంగ్రెస్ అగ్రనేతలకు ఆహ్వానాలు అందించారు. ఈ క్రమంలో సోనియా శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపడం విశేషం. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కావాలనుకునే వారికి ఈ సదస్సు వేదికగా నిలుస్తుందన్నారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులకు సమ ప్రాధాన్యం ఇచ్చేలా మూడంచెల వ్యూహంతో తెలంగాణ ముందుకు సాగుతోందని సోనియా తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణలోని మానవ, సహజ వనరులు, ప్రజల వ్యాపార, సాంకేతిక నైపుణ్యాలు, అంతర్జాతీయ ప్రతిభ అభివృద్ధికి సమ్మిట్ మరింత తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నందుకు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియాగాంధీ అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చేస్తున్న కృషి విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. సదస్సులో పాల్గొననున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా పాలనా విజయోత్సవాలు కాదు..ప్రజా వంచనోత్సవాలు

**బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు కాంగ్రెస్ ఇచ్చిన హామీలెప్పుడు అమలవుతాయా అని రైతులు, రైతు కూలీలు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, పెన్షనుదారుల వంటి వర్గాలన్నీ రెండేళ్లుగా ఆశగా చూస్తుంటే, హామీలను అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాలంటూ రేవంత్ రెడ్డి సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలి. ఏ మొహం పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేస్తూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుకూలురను గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏం సాధించిందని ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టినందుకు విజయోత్సవాలా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నిలువెల్లా దగా చేసిన కాంగ్రెస్ సర్కారుకు విజయోత్సవాలు చేసుకునే అరత లేదు. ప్రజలను వంచించినందుకు సీఎం రేవంత్ రెడ్డి ముందుగా క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలి.అసెంబ్లీ ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టి మోసం చేసినందుకు విజయోత్సవాలా ఎందుకు విజయోత్సవాలు ఏమి ఒరగబెట్టారని, ఏం పొడిచారని విజయోత్సవాలు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఎంపీటీసీ, జడ్ పిటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలి. అపుడు నమ్మించి మోసం చేసిన కాంగ్రెసును జనం ఓడించి బొందపెట్టడం ఖాయం.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తంలో ఇచ్చిన 420 హామీల్లో ఎన్ని వాగ్ధానాలు అమలు చేసారో ప్రజలకు వివరించే దమ్ముందా ముఖ్యమంత్రికి రెండేళ్ల పాలనపై ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ సర్కారుకు దమ్ముంటే హామీల అమలుపై శాఖల వారీగా శ్వేతపత్రం విడుదల చేయాలి. మంత్రులంతా తమ శాఖల్లో ఇచ్చిన హామీల్లో అమలు చేసినవెన్ని అనే అంశాలపై ప్రజలకు శ్వేతప్రతాల రూపంలో వివరణ ఇవ్వాలి. ఎందుకు ప్రజా విజయోత్సవాలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అభయ హస్తము పేరుతో ఆరు గ్యారంటీల కార్డును ప్రధాన హామీగా ఇవ్వడమే కాకుండా, కాంగ్రెస్ ముఖ్య నేతలంతా ఈ ఆరు గ్యారంటీలను బాండ్ పేపర్ల రూపంలో ప్రజలకు మాటిచ్చి ఎన్నికల్లో గెలిచి, పదవులు పొందాకా ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేసినందుకా,ఎందుకు ప్రజా విజయోత్సవాలు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2023 డిసెంబర్ 7న రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక తొలి సంతకం అభయ హస్తం ఫైలు పైనే చేశారు. క్యాబినెట్ తొలి భేటీలో కూడా అభయహస్తం ఆరు గ్యారంటీల కార్డుకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించి, దానికి చట్టబద్ధత కల్పించకుండా అటకెక్కించి తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకాఎందుకు ప్రజా విజయోత్సవాలు తెలంగాణలో మార్పు తమతోనే సాధ్యమన్న కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ రంగంలోనూ మార్పు సాధించకుండా మరింత దిగజార్చుతూ రాష్ట్రం పరిస్థితిని పేనం నుంచి పొయ్యిలో పడిన విధంగా మార్చినందుక బీఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పథకాల్లో జరిగిన అవినీతిని వెలికితీసి కేసిఆర్, కేటిఆర్, హరీష్ రావులను దోషులుగా నిలబెడుతామని, వారు దోచుకున్న అవినీతిని కక్కిస్తామని చెప్పి అవేమి చేయకుండా వారితో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని సగం సొమ్మును కొట్టేసినందుకా కాళేశ్వరం, మిషన్ భగీరథ స్కాములే కాకుండా, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్, ధరణి అక్రమాలపై ఇప్పటి వరకు గత ప్రభుత్వ పెద్దలపై ఒక్క కేసు కూడా నమోదు చేయకుండా బీఆర్ఎస్ తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నందుకా కాంగ్రెసు రెండేళ్ల పాలనలో సిఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన కోటరి, మంత్రులు కొందరు కాంగ్రెస్ నేతలు అవినీతికి పాల్పడుతూ వేల కోట్లు వెనకేసుకుంటున్నందుకా,హిల్ట్ పాలసీ తెచ్చి పారిశ్రామిక వాడల్లో ఉన్న 9292 ఎకరాల భూములను కొల్లగొట్టి లంకెబిందెలు దొరికినందుకా.హిల్ట్ పాలసీ జీవో-27 బయటకు ఎలా వచ్చిందని ఎంక్వయిరీ నిర్వహించడానికి సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గుండాలి.తమది ప్రజా ప్రభుత్వం - పారదర్శక పాలన అంటున్నసీఎం రేవంత్ రెడ్డి పబ్లిక్ డొమూనులో పెట్టాల్సిన జీవో-27 బయటకు ఎలా వెళ్లిందని విచారణ జరిపించడం దారుణం.ఆ జీవో బయటకు రాకుండా ఉంటే గుట్టుచప్పుడు కాకుండా రూ.ఆరు లక్షల 29 వేల కోట్ల స్కామ్ కు పాల్పడుదామనుకున్నారు.హిల్ట్ పాలసీ మాదిరిగా ఇంకా భూములను కొల్లగొట్టేలా ఉన్న జీవోలన్నింటినీ పబ్లిక్ డొమెనులో పెట్టాలి. ఇప్పటి వరకు ప్రభుత్వం శాఖల వారీగా జారీ చేసిన జీవోలన్నింటినీ పబ్లిక్ డొమైనులో పెట్టాలి. సిఎం రేవంత్ రెడ్డి నీకు రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు బోనస్ వంటి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై రైతుల దగ్గరకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా.అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ అన్నావు, నెలకు నాలుగు వేల నిరుద్యోగ భృతి అని ఇచ్చిన హామీలపై నిరుద్యోగుల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా వృద్ధులకు నెలకు ఇచ్చే పెన్షను మొత్తాన్ని రెండు వేల నుంచి నాలుగు వేలకు పెంచుతామన్నారు. దివ్యాంగులకు ఇచ్చే నాలుగు వేలపెన్షను మొత్తాన్ని ఆరు వేలకు పెంచాతమన్నారు. ఈ హామీలపై వృద్ధులు, దివ్యాంగుల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం అలాగే కాలేజీలకు వెళ్లే యువతలకు ఇస్తామన్న స్కూటీలపై, వివాహం చేసుకునే ఆడపడుచులకు కళ్యాణమస్తు పథకం కింద లక్షరూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీలపై అక్కచెల్లల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా. వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు ఇస్తామన్న హామీపై కూలీల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి అసెంబ్లీ సెగ్మెంటుకు 3,500 ఇండ్ల చొప్పున ఈ ఏడాది నాలుగున్నర లక్షల గృహాలను నిర్మిస్తామని ఇచ్చిన హామీపై ఇండ్లు లేని పేదల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన రైతు డిక్లరేషనుపై రైతుల వద్దకు, యూత్ డిక్లరేషన్ పై యువకుల వద్దకు, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషనుపై దళితులు, గిరిజనుల వద్దకు, బీసీ డిక్లరేషన్ పై బీసీ సోదరుల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా.అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు అలవికానీ హామీలు. ఆచరణ సాధ్యం కాని హామీలు, బూటకపు హామీలు 420 ఇచ్చారే వాటిపై ప్రజల్లోకి వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా

ముఖ్యమంత్రి పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు హామీలను ఎగ్గొట్టినందుకు ఆయన పేరు ఎగవేతల రేవంత్ రెడ్డి.

రెండేళ్ల పాలనలోనే వేల కోట్ల అవినీతికి పాల్పడినందుకు గాను %లల% పేద రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నందుకు గాను రేవంత్ రెడ్డిని ఇక నుంచి రాబందు రెడ్డి అని పిలవాలి. తక్షణమే ప్రభుత్వం ప్రజా విజయోత్సవాలను రద్దు చేయాలి. ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. ఇచ్చిన హామీలను ఎప్పటిలోగా అమలు చేస్తారో స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి.

# నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం
- డిసెంబర్ 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 నిబంధనలు వర్తిస్తాయి - ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**నిర్మల్, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు ఈనెల 31 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం పోగు అవుట వంటివి నిషేధం.రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పీ పేర్కొన్నారు.

# ఎన్నికల వేళ ప్రతి చేరిక కాషాయపు వైపే

- బీజేపీలో జోష్ నింపుతున్న చేరికలు
- కండువాలు కప్పి మరి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే





**నిర్మల్, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ రూరల్ మండలం తాంశ గ్రామ తాజామాజీ ఉప సర్పంచ్ మహేష్ రెడ్డి తో పాటు పలువురు గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జమాల్, శ్రీనివాస్, గంగాధర్, రాములు, శ్రీనివాస్, బక్కన్న, సాగర్, సుధాకర్, రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 14 బాక్సింగ్‌కు ఎంపికైన క్రీడాకారులు



**నిర్మల్, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో 69వ ఎస్ జీ ఎఫ్ నిర్మల్ ఆధ్వర్యంలో ఈరోజు బాక్సింగ్ అండర్ 14 బాలుర జిల్లాస్థాయి ఎంపిక పోటీలు ఎన్టీఆర్ మినీ స్టేడియం నిర్మల్, నందు నిర్వహించబడినవని గౌరవ జిల్లా విద్యాధికారి శ్రీ దర్శనం భోజన్న తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు నిర్మల్ జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగినది, త్వరలో వీరు కొమరం భీం అసిఫాబాద్ జిల్లాలో జరిగే ఉమ్మడి అదిలాబాద్ జట్టు ఎంపిక పోటీలలో పాల్గొంటారని జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ తెలిపారు. ఈ పోటీలలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్తయ్య,సుమలత, చందుల స్వామి బాక్సింగ్ కోచ్, వెంకటరమణ, విజయ్ మొదలైన వారు పాల్గొన్నారు. ఇందులో సెలెక్ట్ అయినా వారి వివరాలు ఆయుక్త, హషీర్ ఓవైస్, సిధార్థ్, సంజయ్, స్వేడన్, ధ్రువన్, అభిజిత్, షేక్ గులాం అర్సన్.

# ఫ్రాడ్ డ్ కా ఫుల్ స్టాప్

- విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన
- సోషల్ మీడియా జాగ్రత్తలు, డిజిటల్ అరెస్ట్ మోసాలపై విద్యార్థులకు సూచనలు
- సైబర్ నేరాల నివారణలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలి
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్పష్టికరణ






**నిర్మల్, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని సోన్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, సోన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, షీ టీమ్ సిబ్బంది, భరోసా ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ వివిధ అంశాలపై సూచనలు అందించారు.సైబర్ మోసాలు జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాల్సిన విధానం,గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత మరియు ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌కు రోజూ నమోదు అవుతున్న కాల్స్ సంఖ్య గురించి వివరించారు. పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే సైబర్ మోసాల ద్వారా ప్రజలు కోల్పోతున్న డబ్బు, జాగ్రత్తలు తీసుకోకపోతే జరిగే నష్టాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఫోన్ ద్వారా ఫేక్ అధికారుల పేరుతో భయపెట్టే దందాలు, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం చివరిలో విద్యార్థులతో కలిసి ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ నోడల్ ఆఫీసర్ రవీందర్ నాయక్, షీ టీమ్ ఎస్ఐ సుమాంజలి, సోన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, షి టీమ్ సిబ్బంది, భరోసా సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు





**బోథ్, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలోని ఎన్నికల నామినేషన్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు టి.వెంకన్న శుక్రవారం పరిశీలించినట్లుగా ఎంపీడీవో ఎల్ రమేష్ పేర్కొన్నారు. అనంతరం ఆయన వివరాలను తెలుపుతూ నామినేషన్ల ప్రక్రియ ముగిసిన వెంటనే టీ పోల్ యాప్ లో ప్రతి నామినేషన్ ను పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించినట్లుగా తెలిపారు. ముఖ్యంగా ఎటువంటి తప్పుప్పులకు ఆస్కారం లేకుండా చూడాలని తెలిపినట్లుగా పేర్కొన్నారు. అలాగే ఎన్నికలు సజావుగా సాగేలా నిర్వహించాలని సూచనలు చేసినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విద్యా సదుపాయాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం



**నిర్మల్, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు గ్రామాల్లో విద్యా సదుపాయాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగుతున్న నేపథ్యంలో, రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి ప్రతి గ్రామంలో పుస్తకాల భవనం గ్రామ లైబ్రరీ నిర్మాణంను తప్పనిసరి ఎన్నికల హామీగా ప్రకటించాలని ఏఐపీఎస్ యు విద్యార్థి సంఘం గట్టిగా డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గడపాలె పరమేష్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో కూడా వేలాది గ్రామాల్లో విద్యార్థుల కోసం ఒక చిన్న లైబ్రరీ కూడా అందుబాటులో లేకపోవడం అత్యంత విచారకరం మరియు ప్రభుత్వాల విద్యార్థుల పై నిర్లక్ష్యానికి నిదర్శనం. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత నిరుద్యోగులకు సరైన పుస్తకాలు, స్టడీ హాల్, ఇంటర్నెట్ సదుపాయాలు లేని కారణంగా వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య రాబోయే ఎన్నికల్లో ముఖ్య అజెండాగా మారాల్సిన అవసరం ఉంది అందుకే ఏఐపీఎస్ యు విద్యార్థి సంఘం స్పష్టంగా ప్రకటిస్తోంది. లైబ్రరీలు లేని గ్రామ అభివృద్ధి అసంభవం ప్రతి గ్రామంలో లైబ్రరీ అదే మా విద్యార్థుల హక్కు. సర్పంచ్, వార్డు సభ్యుడు అభ్యర్థులు తమ ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామ లైబ్రరీ ప్రారంభం, నిర్వహణ, నిధుల కేటాయింపుపై స్పష్టమైన హామీ ఇవ్వాలి ప్రతి గ్రామంలో 24 గంటల చదువుకునే గది, ఇంటర్నెట్, పుస్తకాలు, వార్తాపత్రికలు, పోటీ పరీక్షల మెటీరియల్ అందుబాటులో ఉండాలి. యువత చదువు అభివృద్ధి కోసం లైబ్రరీలను ప్రముఖ అభివృద్ధి ప్రాజెక్టుగా ప్రకటించాలి.ఎన్నికల్లో ఓట్లు అడిగే ప్రతి అభ్యర్థి యువత అభివృద్ధి గురించి మాట్లాడుతారు కాని, వారి గ్రామాల్లో మూలభూతి విద్యా సదుపాయాలైన లైబ్రరీలు లేవని వాస్తవాన్ని దాచేస్తున్నారు.

ఇక ఈ పరిస్థితిని విద్యార్థులు అంగీకరించబోరు. లైబ్రరీ హామీ ఇవ్వని అభ్యర్థులను యువత ప్రశ్నించాలి హామీ ఇస్తేనే మా ఓటు అని ఏఐపీఎస్ యు విద్యార్థి సంఘం హెచ్చరిస్తోంది.గ్రామాల విద్యా భవిష్యత్‌ను కాపాడాలంటే లైబ్రరీలు తప్పనిసరి. యువత, విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించే ప్రతి అభ్యర్థి ఈ హామీని మేనిఫెస్టోలో చేర్చాలని మా సంఘం బలంగా కోరుతోంది.

# శ్రీ సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్యాయత్నానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు



**మంచిర్యాల, 5, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని విస్మరించిన నేపథ్యంలో మేడ్చల్ లో శ్రీ సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్యకు ప్రయత్నించడం జరిగిందని అయన ఆత్మహత్యా యత్నానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు . ఈ సంఘతనపై శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జేబుకు నల్ల రిబ్బన్ లను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లాలో బీసీ డిక్లరేషన్ సభ పేరుతో అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, అలాగే విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తామని హామీలు ఇచ్చి రెండు సంవత్స రాలు గడుస్తున్న ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడంతో బీసీ ఉద్యమ కారుడు ఈశ్వర్ చారి భావో ద్వేగానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం జరిగిందన్నారు. ఈ సంఘటనకు కారణ మైన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, అలాగే ఎంతమంది బలయితే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోందో బీసీ సమాజానికి ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా ప్రాణహాని జరిగితే పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, బీసీ నాయకులు గజెల్లి వెంకటయ్య, శాఖపూరి భీమ్సేన్, చంద్రగిరి చంద్ర మౌళి, మంచర్ల సదానందం, వేముల అశోక్, చలిమల అంజయ్య, రామగిరి రాజన్న చారి,కొండా శ్రీనివాస్ పెద్దపల్లి సూరన్న, ఎండి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలి



- బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేడ్ల శ్రీనివాస్
- బీసీ సమాజ్ "చాయ్ పే చర్చ" కార్యక్రమం

**మంచిర్యాల, 5, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు అయ్యేలా బీసీల సత్తా చాటాలని బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేడ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో మైదానంలో " చాయ్ పే చర్చ" కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా రాష్ట్ర వ్యాప్తంగా 17 శాతం, మంచిర్యాల జిల్లాలో ఏడు శాతం ఇవ్వడాన్ని బీసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలిపారు . మొత్తం 306 పంచాయితీ లకు గాను 23 బీసీలకు కేటాయించడం అంటే గ్రామస్థాయిలో బీసీలను రాజకీయంగా అణచి వేయడమే తప్ప మరొకటి కాదన్నారు. జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో బీసీల సత్తా చూపిస్తామని , ఇప్పటికైనా అన్ని పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లును పెట్టె విధంగా రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి మీ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీతో మాట్లాడి పార్లమెంటు సమావేశాలను అడ్డు కోవాలని, ఈ రాష్ట్రంలో బీసీలకు న్యాయంగా రావాల్సిన రిజర్వేషన్లు అమలు కావాలంటే అన్ని పార్టీలు చిత్తశుద్ధితో పనిచేస్తేనే సాధ్యమవుతాయని అన్నారు.

తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితేనే తప్ప బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత ఉంటుంద న్నారు. బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవ్వాలని లేని పక్షంలో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందన్నారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, బీసీ భావజాలాన్ని నియోజకవర్గాలకు మండలాలకు గ్రామస్థాయికి విస్తరించినప్పుడే బీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని మన ఓటు మనకే వేసుకుని బీసీలను అత్యధిక మందిని గ్రామ సర్పంచులు గా గెలవడానికి కంకణబద్ధులై పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పూదారి కుమార్. బీసీ సమాజ్ జిల్లా నాయకులు వేముల కిరణ్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రయ్య, బీసీ సమాజ్ నాయకులు ఆడెపు సురేష్, తాటిపాముల సమ్మయ్య, ఎనగందుల వెంకటేష్, గాజుల సంపత్,చల్ల శ్రీనివాస్, పూదరి కుమార్, వెయ్యికండ్ల శ్రీకాంత్, సూర్య కిరణ్, గుజ్జేటి నరేష్, పూదరి కృష్ణ, పొట్లబత్తిని రాజేష్ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో అయ్యప్ప స్వాముల నిరసన



**మంచిర్యాల, 5, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** ఇండియా ఎయిర్ లైన్స్ వైఫల్యం వల్ల శబరి వెళ్లి అయ్యప్ప స్వాములు వెళ్లే విమానం 15 గంటలకు పైగా ఆలస్యం అవ్వడంతో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. విమానం ఆలస్యం అయినా ఇండిగో సంస్థ నుండి కనీస స్పందన లేదని, వెంటనే సమస్య పరిష్కరించి ఎట్టువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

# మంచిర్యాల మునిసిపాలిటి 17వ వార్డ్‌లో రోడ్ల, డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం





**మంచిర్యాల, 5, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మునిసిపాలిటి 17వ వార్డ్ "సీతారామ కాలనీ, బృందావన కాలనీ సూర్య నగర్, ఎల్‌కె.నగర్ నాగదేవత కాలనీ, సున్నం బట్టి వాడ, గణేష్ నగర్ " ప్రజలకు శుభవార్త. ఈ కాలనీలో రోడ్ల నిర్మాణ పనులు మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని మంచిర్యాల కార్పో రేషన్ 39వ డివిజన్ ఇంచార్జ్, 17వ వార్డ్ మాజీ కౌన్సిలర్స్ పూదరి సునీత ప్రభాకర్ తెలిపారు. తమ ప్రియతమ నేత కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల ఎమ్మెల్యేగా గెలిచిన గెలిచాక 17వ వార్డు ప్రజల కోరిక మేరకు 1 కోటి 50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం ఎమ్మెల్యే నిధులను ఇవ్వడం జరిగింద న్నారు. కానీ గత ప్రభుత్వంలో తాను "ప్రతిపక్ష కౌన్సిలర్" కాబట్టి ఎక్కువ ఫండ్ కేటాయించ కుండా వివక్ష చూపినట్లు తెలిపారు .ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం 17వ వార్డుకు అభివృద్ధి కోసం నిధులను కేటాయించి అభివృద్ధి పనులను మొదలు పెట్టినట్లు తెలిపారు .ఈ నిధులు సరిపోవని ఎమ్మెల్యే కు తెలియజేస్తే రాబోయే కాలంలో మరిన్ని నిధులను కేటాయించి 17వ వార్డులో అన్ని రోడ్స్ డ్రైనేజీల నిర్మాణం చేయడం జరుగుతుందని చెప్పడం జరిగిందన్నారు . ఈ అభివృద్ధి పనులను చేస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు 17వ వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మాజీ కౌన్సిలర్ పూదరి సునీత ప్రభాకర్ లు కృతజ్ఞత లు తెలిపారు.

## రెండో విడత పోలింగ్ సిబ్బంది ఆన్ లైన్ ర్యాండమైజేషన్ పూర్తి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 05(ప్రజా జ్యోతి ప్రతినిధి): 2వ,సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండు విడత పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.శుక్రవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ తో కలిసి రెండో విడత పోలింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని ఐజ,మల్దకల్,వడ్డేపల్లి,రాజోలి(4)మండలాల్లో నిర్వహించనున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 716 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.వీటిలో విధులు నిర్వర్తించడానికి పీఓలు 716,ఓపీఓలు1,007 సిబ్బంది మొత్తం1,723 మందిని రెండవ




ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ఒక్కో మండలానికి సంబంధించిన గ్రామ పంచాయతీలలో సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల కోసం అవసరమైన పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించినట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తీ చేయడం జరిగిందని తెలిపారు.పోలింగ్ విధుల్లో పాల్గొనే ప్రతి సిబ్బందికీ శిక్షణను అత్యంత పక్కాగా,నిబంధనలకు అనుగుణంగా అందించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు.జిల్లాలో గ్రామస్థాయి ఎన్నికలను పరదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీకాంత్,జెడ్పీ డిప్యూటీ సి.ఈ.ఓ నాగేంద్రం,ఈడియం శివ,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సిద్ధం

### - ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో జరగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులు ఆదేశించారు. శుక్రవారం మిడ్జిల్ మండలంలోని ఎం.పి.డీ.ఓ కార్యాలయంలో తహసీల్దార్, ఎం.పి.డీ.ఓ, పంచాయతీ కార్యదర్శులతో





సమీక్ష సమావేశం నిర్వహించి ఎన్నికల ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్‌లు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని ఎం.పి.డీ.ఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో పంపిణీ కౌంటర్లు, వాహనాల పార్కింగ్, భోజన ఏర్పాట్లు, సిబ్బంది కదలికలపై సమగ్ర ప్రణాళిక ఉండాలని కలెక్టర్ స్పష్టంచేశారు.
ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రదేశం మ్యాప్‌ను ఎం.పి.డీ.ఓ గీతాంజలి కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పులి రాజు, ఎం.పి.డీ.ఓ గీతాంజలి సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గుణ్మక్ల గ్రామంలో అంగా రంగా వైభవం గా శ్రీ శ్రీ శ్రీ కడప రాయ స్వామి రథోత్సవం

5-డిసెంబర్ ధన్వాడ (ప్రజా జ్యోతి) నారాయణపేట్ జిల్లా ధన్వాడ మండలానికి చెందిన గుణ్మక్ల గ్రామంలో శుక్రవారం తెలవారు జామున శ్రీ శ్రీ శ్రీ కడప రాయ స్వామి రథోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది ప్రతీ ఏటా నిర్వహించే ఈ ఉత్సవానికి ఈసారి కూడా పరిసర గ్రామాల నుండి భారీగా భక్తులు తరలి వచ్చారు రథాన్ని తాళ్లతో లాగుతూ భక్తులు నిండైన భక్తిభావంతో పాల్గొన్నారు గ్రామ పెద్దలు స్థానిక యువకులు సమితి సభ్యులు భజన మండలి కలిసి కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు గ్రామంలో ప్రత్యేక అలంకరణలు మంగళవాయిద్యాలు హారతులతో సందేహరహితంగా ఉత్సవం ఉత్సాహంగా కొనసాగింది



## ఏకగ్రీవంగా ఎన్నికైన గవినోళ్ల శ్రీనివాస్‌కు ఘన సన్మానం

దామరగిద్ద డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా సామాజిక కార్యకర్త తెలంగాణ ఉద్యమకారుడు గవినోళ్ల శ్రీనివాస్ స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికపై గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా విఠలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు



శుక్రవారం శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పదవిలో ఆయన ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తికి దక్కిన గౌరవం అని అన్నారు. శ్రీనివాస్ నాయకత్వంలో బాపన్‌పల్లి మరింత ప్రగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ దామరగిద్ద మండల అధ్యక్షుడు జి. సుభాష్ గట్రెడ్డి పల్లి రాంరెడ్డి ఉలిగుండం డీలర్ కిష్టారెడ్డి యువ నాయకులు గుట్టల కృష్ణా రవిశంకర్ ముత్యప్ప నర్సిములు జగదీశ్ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన అవసరం:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



గద్వాల డిసెంబర్ 05(ప్రజా జ్యోతి ప్రతినిధి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులకు పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించే రిటర్నింగ్,ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన,బాలికల ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న రెండో దశ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఆయా గ్రామ పంచాయతీల ఐదేళ్ల అభివృద్ధికి ఎన్నుకునే సర్పంచి,వార్డు సభ్యుల పదవులకు నిర్వహిస్తున్న ఈ ఎన్నికలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటు ముఖ్యమేనని తెలుసుకోవాలన్నారు.ఓటర్లు తమ ఓటు గల్లంతయిందని,ఇతర సమస్యలు చెప్పకుండా ముందుగానే పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే ముందుగానే మాస్టర్ ట్రైనర్స్ ను అడిగి పరిష్కరించుకోవాలన్నారు.ఈ శిక్షణలో బ్యాలెట్ బాక్స్ లను తెప్పించి మాదిరి పోలింగ్ కూడా చేస్తారన్నారు.ఎన్నికల విధులు నిర్వర్తించే జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన అధికారులకు మొదటి విడత ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఓటు హక్కు ఉంటే ఫామ్ 14 ఇవ్వడం జరుగుతుందని,ఈ దరఖాస్తులను పూరించి సంబంధిత ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేస్తే ఈనెల 8వ,తేదీన పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం తమ జిల్లాల్లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం శిక్షణకు హాజరైన అధికారుల హాజరు పట్టికను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు.ఈ పర్యటనలో గద్వాల ఎంపీడీవో శైలజ, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజాపూర్‌లో ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రాజాపూర్ జడ్.పి.ఉన్నత



పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం సందర్శించారు. పంపిణీ కేంద్రంలో ఉన్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులు చేపట్టిన పనుల పురోగతిపై ఆమె సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియలో సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది సంఖ్యకు సరిపడేలా బస్సుల్ని ఏర్పాటు చేయడంతో పాటు, వారికి భోజనం, పార్కింగ్, విశ్రాంతి సౌకర్యాలు అందించాలని ఆమె సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సామాగ్రి పంపిణీ సజావుగా జరగాలని, పంపిణీ సమయంలో సమయపాలన, క్రమశిక్షణ పాటించాలని ఆమె పేర్కొన్నారు. తరువాత ఎం.పి.డీ.ఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియపై ఆమె అధికారులతో చర్చించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను సులభంగా వినియోగించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
మండలంలో ఓ.పి.ఓలుకు మరోసారి శిక్షణ ఇవ్వాలని, అలాగే గ్రామాల్లో ఎఫ్.ఎస్.టీ బృందాలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలును కఠినంగా పర్యవేక్షించాలని తహసీల్దార్‌కు ఆమె ఆదేశించారు. రాబోయే పోలింగ్ ప్రక్రియ ఏ అవాంతరం లేకుండా పూర్తయ్యేలా ముందస్తు ఏర్పాట్లు వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ఏర్పాట్లపై సమీక్ష

### - ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయనీ దేవి
### - క్రిటికల్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి

మహబూబ్‌నగర్, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి ) జిల్లాలో జరుగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయనీ దేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి, ఎన్నికల కోసం చేపడుతున్న ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది బాధ్యతలు, సామగ్రి పంపిణీ, లాజిస్టికల్ ఏర్పాట్లను తెలుసుకున్నారు. ఆమె అధికారులు చేసిన ఏర్పాట్లను సమీక్షిస్తూ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ ప్రక్రియ సాగించాల్సిందిగా సూచించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తరువాత ఆమె మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు.



క్రిటికల్ స్థావరాల్లో అదనపు భద్రత, సిసిటివి పర్యవేక్షణ, మద్యం, డబ్బు ప్రలోభాలు, ఇతర అవాంఛనీయ కార్యక్రమాలపై అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా జరిగేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో ఎన్నికల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల గ్రామ అభివృద్ధి తమ లక్ష్యం.

### అభివృద్ధికి ఆమడ దూరంలో వీపనగండ్ల.
### గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మీసాల రేణుక ఎల్లేష్ నామినేషన్ దాఖలు దశాబ్దాల కాలంగా వీపనగండ్ల గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని, గ్రామ అభివృద్ధి కోసం, సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను, నాకు ఓటు వేసి నన్ను గెలిపించాలని, మీసాల రేణుక ఎల్లేష్ గ్రామ ప్రజలను కోరారు. శుక్రవారం వీపనగండ్ల గ్రామ అభివృద్ధి కొరకు సర్పంచ్ అభ్యర్థిగా, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రామన్న మాదిగ బలపరిచిన అభ్యర్థి, మీసాల రేణుక ఎల్లేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మీసాల రాము మాట్లాడుతూ విద్యావంతురాలైన గ్రామ ఆడపడుచు, మీసాల రేణుక ఎల్లేష్, సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నారని వారిని ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్ మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని తనను సర్పంచ్ గా గెలిపిస్తే మీ అందరితో కలిసి ఉండి, గ్రామ




అభివృద్ధి, మౌలిక వసతులు, మహిళ సాధికారత, విద్య, ఆరోగ్య, వివిధ సమస్యలను, గ్రామ ప్రజలందరి సహకారంతో, మీ అందరికీ అందుబాటులో ఉండి సేవకురాలుగా గ్రామ అభివృద్ధి ఎజెండాగా ముందుకు సాగుతారని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం తనను సర్పంచ్ గా గెలిపించాలని పేర్కొన్నారు. గత ఎన్నికలలో మీసాల ఎల్లేష్ సర్పంచ్ గా పోటీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమంలో మీసాల ఎల్లేష్, మీసాల రాముడు, దయ్యపు గంగులయ్య, మల్లమ్మ, ఈశ్వరమ్మ, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 8వ తారీఖున మహాసభను జయప్రదం చేయండి

గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 05: గద్వాల్ జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియు ఆఫీసులో కడపత్రిక విడుదల చేస్తూ జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ..గద్వాల జిల్లా కేంద్రంలో వాల్మీకి భవన్ లో 8వ తేదీన జరుగబోయే జిల్లా మహసభను జయప్రదం చేయాలని అంత మాత్రమె కాకుండా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,8 గంటల పని విధానమే కొనసాగించాలని,2024 జనాభా ప్రకారం ఉద్యోగ సిబ్బందిని నియమించి పని ఒత్తిడి తగ్గించాలని, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుందని అన్నారు.పెరిగే ధరలకు కనీస వేతనాలు 26,000 కు సవరించి అమలు చేయాలి అన్నారు. పని భారం తగ్గించాలి అదునపు భారం తగ్గించాలి అధునిక సిబ్బందిని



నియమించాలి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను తొలగించడం ఆపాలి అని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు రెగ్యులర్ రేట్ చేయాలి తెలిపారు.



## విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందజేయాలి: జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాష

గద్వాల డిసెంబర్ 05(ప్రజా జ్యోతి డివిజన్): వసతి గృహ విద్యార్థులకు శుభ్రతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందజేయాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతి గృహంలోని వంటగదిని,స్టోర్ రూమ్ ను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. వసతి గృహాన్ని చక్కగా నిర్వహిస్తుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులు చదువులో రాణించి 100% ఫలితాలు సాధించాలని సూచించారు.జిల్లాలో ఇటీవల కొన్ని వసతి గృహాల్లో ఆహారం కలుషితమై విద్యార్థులు కొందరు అస్వస్థతకు గురైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని అలాంటివి పునరావృతం కాకుండా తరచూ ఆకస్మిక తనిఖీలు చేస్తూ,తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## గంగాపూర్‌లో నామినేషన్ ప్రక్రియకు వేగం

### : సమీక్షించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జడ్చర్ల మండలంలోని గంగాపూర్ గ్రామ పంచాయతీలో నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం సందర్శించారు. మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం నామినేషన్ల స్వీకరణ శుక్ర వారం తో ముగుస్తున్న నేపథ్యంలో, నామినేషన్ ప్రక్రియను ఆమె పర్యవేక్షించి వివిధ అంశాలను



సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన నామినేషన్ పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, నిర్ణీత సమయానికి వచ్చిన వాటిని తప్పకుండా స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం చివరి రోజు కావడంతో అభ్యర్థుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున, అదనపు సిబ్బందిని నియమించి నామినేషన్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. టీ-పోల్ సాఫ్ట్‌వేర్‌లో నామినేషన్ డేటా అప్లోడ్‌లో ఆలస్యం జరిగకుండా ముందస్తు సన్నద్ధతగా కంప్యూటర్లు మరియు టెక్నికల్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆమె సూచించారు. "సాయంత్రం 5:00 గంటల లోపల వచ్చిన అభ్యర్థులకు వరుస క్రమానుసారం టోకెన్ స్లిప్‌లు ఇవ్వాలి. 5:00 గంటల తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ నామినేషన్లు స్వీకరించకూడదు," అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల నామినేషన్ల స్వీకరణను పూర్తిగా పారదర్శకంగా, న్యాయబద్ధంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ నిర్వహించాలని ఆమె అధికారులకు సూచించారు.

## సైనిక పతాక దినోత్సవంలో దేశభక్తి సందేశం

### సాయుధ దళాల నిధికి విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చిన కలెక్టర్ - ఎస్పీ

మహబూబ్‌నగర్, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ) సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా దేశ రక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందిస్తున్న భారత సైనికుల కోసం ఏర్పాటు చేసిన సైనిక పతాక నిధికి అందరూ ఉదారంగా విరాళాలు



అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మరియు ఎస్పీ దరావత్ జానకి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ, మాజీ సైనికులు మరియు ఎన్‌సిసి క్యాడెట్లు కలిసి సైనిక పతాకానికి నమస్కారం తెలియజేశారు. అనంతరం ఇద్దరు అధికారులు పతాక నిధికి తమ విరాళాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “సైన్యం మన దేశ సరిహద్దుల గర్వకారణం. వారి సేవలకు మనం ఋణపడి ఉన్నాం. ప్రతి పౌరుడు తన సామర్థ్యానికి తగ్గ విరాళం ఇవ్వాలి,” అని అన్నారు. ఎస్పీ జానకి మాట్లాడుతూ, “సైనికుల త్యాగమే మన దేశ శాంతి భద్రతలకు పునాది. సైనిక సంక్షేమానికి చేయూత అందించాలి,” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి ఎ. శ్రీనివాస్ రెడ్డి, త్రివిధ దళాల మాజీ సైనికులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన చాగాపురం యువకులు

### -గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 05: గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా భారీ ఎత్తున ఇటిక్యాల మండలం చాగపురం గ్రామంలో పరశురాముడు తో పాటు 40 మంది బిజెపి యువకులు బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్



పార్టీలో శాంతినగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండలాధ్యక్షుడు రుక్మందర్ రెడ్డి,ఇటిక్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు చందు, లింగన్న,అల్లాబాకస్, ఆంజనేయులు,గొల్ల రామకృష్ణ, గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం నిధుల మంజూరుకు మంత్రి హామీ

- మంత్రినీ కలిసిన గాంధీనగర్ ఏకగ్రీవ సర్పంచ్ కేతిరి



**భీమదేవరపల్లి: డిసెంబర్ 5, (ప్రజాజ్యోతి)** : భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామ సర్పంచ్ గా కేతిరి లక్ష్మారెడ్డి ఏకగ్రీవం కావడంతో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నీ శుక్రవారం హైదరాబాద్‌లో లక్ష్మా రెడ్డి కలిసి మంత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కేతిరి లక్ష్మారెడ్డిని ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోవడం పట్ల లక్ష్మారెడ్డి తో పాటు గ్రామస్తులను మంత్రి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లక్ష్మారెడ్డిని సర్పంచ్ గా ఏకగ్రీవడం చేయడం శుభపరిణామమని... గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని మంత్రి లక్ష్మారెడ్డికి సూచించారు. తనపై నమ్మకంతో గ్రామ ప్రజలు తనను సర్పంచ్ గా ఏకగ్రీవం చేశారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంలో అభివృద్ధి పనులు చేసేందుకు తనకు ప్రత్యేక నిధులు కావాలని ఏకగ్రీవ సర్పంచి కేతిరి లక్ష్మారెడ్డి మంత్రిని కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కేతిరి లక్ష్మారెడ్డి గ్రామస్తుల తరపున మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాలలో గులాబీ జెండా ఎగురాలే





### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల, డిసెంబర్ 05,(ప్రజా జ్యోతి)** : పంచాయితీ ఎన్నికల్లో గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగురాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పరకాల మండలం నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలంతా సమన్వయంతో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేయాలి. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలిస్తేనే రెండేళ్లుగా ఆగిపోయిన అభివృద్ధి మళ్లీ పరుగులు పెడుతుంది.

కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను, 420 బోగస్ హామీలను ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు తెలియచేయాలి. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధికి ప్రజలకు గుర్తుచేయాలి. గడిచిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పనిచేశారన్నారు. గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందని, ఆ పార్టీకి వారు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందని, గ్రామాల్లో సెక్రటరీలు సైతం తప్పించుకొని తిరిగే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలతోపాటు విద్య, వైద్యం, రోడ్లు దెబ్బతిన్నా పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు బోనస్, మద్దతు ధర ఇవ్వకపోగా, కనీసం వడ్లు కొనే దిక్కులేదన్నారు. పింఛన్లు పెంచుతామని, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని ఇవ్వలేదన్నారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వలేదని, యువతకు ఉద్యోగాలు లేవని.. ఇలా ప్రతి రంగా న్నీ నిర్వీర్యం చేసిందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధే గ్రామాల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా గెలిపిస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు చింతిరెడ్డి సాంబరెడ్డి, గురిజపల్లి ప్రకాష్ రావు, మునిగాల సురేందర్ రావు, గంట సమ్మిరెడ్డి, ఆముదాలపల్లి అశోక్, కోరే రమేష్, నడికుడ మండల సీనియర్ నాయకులు మేడిపల్లి శోభన్, సంగెం మాజీ ఎంపీపీ దొణికెల మల్లయ్య, మండల యూత్ నాయకులు, పది గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్ అభ్యర్థులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.4.26 కోట్ల పనులకు శంకుస్థాపన

### ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి - ఎమ్మెల్యే నాయిని






**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 5, (ప్రజాజ్యోతి):** ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నియోజకవర్గంలోని 54వ, 6వ డివిజన్లలో రూ. 4.26 కోట్ల వ్యయంతో తాగునీటి పైప్‌లైన్, సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఒకే రోజు నాలుగు కోట్లకు పైగా నిధులతో పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పలు కాలనీల్లో సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. త్వరలోనే రూ. 1000 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్నట్లు వెల్లడించారు. పోచమ్మకుంట శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బీజేపీకి గుడ్‌బై

### 50 మందికి కాంగ్రెస్ కండువా కప్పిన ఎమ్మెల్యే నాగరాజు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 5, (ప్రజాజ్యోతి)** : హన్మకొండ జిల్లా అయినవోలు మండలం ఉడుతగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు జన్నపురెడ్డి దేవిక నరోత్తం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి సహా సుమారు 50 మంది శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత కొత్త విభేదాలు పక్కనపెట్టి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి తాను పూర్తిస్థాయిలో సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, యువత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌకొండలో స్వతంత్ర సర్పంచ్, వార్డ్ అభ్యర్థిగా చుక్క శిరీష

### పక్షాలు కాదు. ప్రజలే నా పార్టీ



**నడికుడ, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)** : కౌకొండ గ్రామంలోని 2వ వార్డు మెంబర్ గా ,సర్పంచ్ పదవికి చుక్క శిరీష స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. వార్డు అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన తన ప్రధాన లక్ష్యాలని తెలిపారు. తాగునీరు, రోడ్లు, స్ట్రీట్‌లైట్లు, శుభ్రత, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సమస్యలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉన్నాయని పేర్కొన్న శిరీష, ప్రజలు ఆశీర్వదిస్తే ప్రతి ఇంటి సమస్యను నా ఇంటి సమస్యగా భావించి పని చేస్తా అని హామీ ఇచ్చారు. పార్టీల వాగ్దానాలు కాదు, ప్రజల మధ్య ఉండి సేవ చేయడమే తన ధ్యేయమని తెలిపారు. గ్రామాభివృద్ధికి మీ ఒక్క ఓటు నాకు బలం. ఒక అవకాశం ఇవ్వండి, సేవలో వెనుకాడను అని ఆమె వార్డు ప్రజలను కోరుకున్నారు.

## గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ బరిలో భీమ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి



### ప్రజలు ఆశీర్వదించి అభివృద్ధికి బాటలు వేయండి



**ధర్మసాగర్, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)** : గ్రామాభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నట్లు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జానకిపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి భీమ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ప్రజలకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సమస్య తీరుస్తూ నిరంతర సరఫరా, వీధిలైట్లు, పారిశుద్ధ్యం, గ్రీన్ కవర్ పెంపు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, మహిళల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలు అమలు చేయడమే తన ప్రాధాన్యతగా వివరించారు. రైతు సంక్షేమం కోసం వ్యవసాయ మద్దతు కార్యక్రమాలు, సాగునీటి సమస్యల పరిష్కారం, పంట మార్కెటింగ్‌కు తగిన వసతులు కల్పిస్తానని తెలిపారు.

పేదల నివాసాల సమస్య పరిష్కారం, పాఠశాలల అభివృద్ధి, అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం, వృద్ధులు-వికలాంగులకు అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా పూర్తి పారదర్శకతతో పనిచేస్తానని స్పష్టం చేశారు. పాలన ప్రజాభిప్రాయం ఆధారంగా సాగాలన్నదే తన ధ్యేయమని తెలిపారు. ఈ సందర్భంగా జానకిపురం గ్రామ ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపించాలని కోరుతూ, అభివృద్ధి పయనంలో తనతో కలిసి నడవాలని భీమ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



### ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి



**నడికూడ, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)** : కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి,వెంకటేశ్వర్ల పల్లి గ్రామ అభివృద్ధికి సహకరించాలి అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజిరెడ్డి మరియు వార్డ్ మెంబర్ల గెలుపు కోసం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింటా ప్రచారంని నిర్వహించారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశ్వర్ల పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజిరెడ్డి ఉంగరం గుర్తు మరియు వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలే మా పాలకులని, ప్రజల మేరకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి ముసుగులో దోచుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వా లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. గెలిచి వచ్చిన వారి గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చే బాధ్యత తనదనీ అన్నారు.

సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ. 500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు. పార్టీలకు అధికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు.

## అపరిచిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సిఐ మల్లేష్ యాదవ్





**మొగుళ్ళ పల్లి, డిసెంబర్ 5, ప్రజాజ్యోతి** : అపరిచిత కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిట్యాల సి ఐ మల్లేష్ యాదవ్ అన్నారు. జిల్లా ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ ఐ పి ఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని అమ్మ గార్డెన్ లో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం ద్వారా స్థానిక ఎస్సై అశోక్ కుమార్‌తో కలిసి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం కోసం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. స్టాక్ మార్కెట్లో తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో ఎక్కువ లాభం లాంటి మోసపూరిత పెట్టుబడి, డిజిటల్ అరెస్టని బయపెట్టి మభ్యపెట్టే విధంగా వచ్చే అపరిచిత కాల్స్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎలక్షన్స్ లో భాగంగా ఎలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు సోషల్ మీడియాలో గాని వాట్సాప్ లో చేయవద్దని ఒకవేళ అలాంటి రెచ్చగొట్టే పోస్ట్ లు చేస్తే ఆ గ్రూప్ యొక్క అడ్మిన్ ను బాధ్యులుగా చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ రకాల సైబర్ నేరాల పట్ల అప్రపత్తంగా ఉండాలని లోన్ ఆప్, ఆన్ లైన్ లింక్స్, ఫ్రాడ్ పెట్టుబడి, అపరిచిత కాల్స్, ఓటిపి స్కామ్స్, డిజిటల్ అరెస్ట్, వాట్సాప్, ట్విట్టర్ లింక్స్, ఆన్ లైన్ స్క్రాచ్ కార్డ్స్, ఏపికె ఫైల్స్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నందున ఎలాంటి అనుమానాస్పద లింకులు, ఫైళ్లను క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 కు కాల్ చేయాలని, అలాగే %lðh€ ^^^.;Ð©*J;J]°*.M[F.]B% 5 సంబంధిత పోలీస్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓ సురేందర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది శ్రీనివాస్, ప్రభాకర్, కృష్ణ, నవీన్, శంకర్, అజయ్ పాల్గొన్నారు.

## మేజర్ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తాటి సరస్వతి నామినేషన్





**వెంకటాపురం,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)** : మూడో విడతలో జరగనున్న పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి శుక్రవారం ఆఖరి రోజు కావడంతో వెంకటాపురం మండలంలోని 18 పంచాయతీలకు నామినేషన్లు వేసే పనిలో ప్రధాన పార్టీలన్నీ తలమునకలయ్యాయి. ములుగు జిల్లా వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తాటి సరస్వతి,వార్డు సభ్యులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు ఇంటి వద్ద నుండి సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు భాజా భజంత్రీలతో ప్రధాన రహదారి వెంట భారీ ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజల నిర్వహించారు. అనంతరం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తాటి సరస్వతి మాట్లాడుతూ.. ఈనెల 17న జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,యువ నాయకులు బాలసాని వేణు,మాజీ జెడ్పిటిసి పాయం రమణ,మాజీ ఎంపీటీసీలు కొండపర్తి సీతాదేవి,గార్లపాటి రవి,మాజీ సర్పంచులు,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ, నాయకులు శ్రీరాముల రమేష్, పల్నాటి నాగేశ్వరరావు, బాలసాని మధు, పిల్లారిశెట్టి మురళి, పల్నాటి ప్రకాష్,చిడెం ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అట్టహాసంగా బారి ర్యాలీతో హసీనాబాను అక్బర్ నామినేషన్

- ర్యాలీ ద్వారానే గెలుపు సంకేతం ఇచ్చిన హసీనాబాన్ అక్బర్






**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)** : జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మహాదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ తరఫున హసీనా భాను అక్బర్ ఖాన్ భారీ ర్యాలీ ద్వారా వచ్చి మహదేవపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్‌గా నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున అట్టహాసంగా బారి ర్యాలీ తీస్తూ గెలుపే ధ్యేయంగా సాగిన ఈ ర్యాలీలో మండల కేంద్రంలో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు పవనాలు వీస్తున్నాయని ఈ ర్యాలీ ద్వారా తేటతెల్లమైందని కార్యకర్తలు నామినేషన్ ర్యాలీనీ విజయోత్సవ రాలిగానే భావిస్తున్నామని పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు. ఈసారి హసీనాబాన్ అక్బర్ గెలుపు ఖాయమని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటూ అక్బర్ ఖాన్ మండల కేంద్రంలో చేసిన అభివృద్ధి గెలుపుకు నాంది అని గ్రామ ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఏదేమైనాప్పటికీ రానున్న రోజుల్లో త్రిముక పోటీలో హసీనాబాన్ అక్బర్ ముందు వరుసలో ఉన్నట్టుగా భావించాల్సిందే.

## కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ రాష్ట్ర సమగ్రా అభివృద్ధి

- మండలంలోని గ్రామలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రచారం - 1800 కోట్ల రూపాయల నిధులతో నియోజక వర్గంలో అభివృద్ధి పనులు

- మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం - సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి - కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పేది లేదు మడమతిప్పేది లేదు





**రాయపర్తి డిసెంబర్ 5 ప్రజాజ్యోతి** : కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లారాయపర్తి మండలం బంధనపల్లి కొత్తూరు, పెరికెడు, ఊకళ్ళు, ఏకే తండా, గట్టిగల్లు, పానిష్ తండా, దుబ్బ తండ, తదితరగ్రామలలో సర్పంచ్ అభ్యర్థుల కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న వేళ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల కు మద్దతుగా శుక్రవారం మండలంలోని గ్రామాలలో విస్తృత పర్యటన నిర్వహించారు. గ్రామలలో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలను ప్రత్యక్షంగా పలకరించిన ఎమ్మెల్యే, పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. గ్రామములో సభను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. గ్రామల అభివృద్ధే తమ ప్రాధాన్యత అని, రోడ్లు, తాగునీరు, నీటి పారుదల, విద్యుత్, మహిళల సంక్షేమం వంటి సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేసే అభ్యర్థి తీగల సాయిలు గారే సరైన నాయకుడు అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే, అందరికీ అందుబాటులో ఉండే నాయకత్వం ఆయనదేనని ఆమె తెలిపారు..

సాయిలు గెలిపించడం ద్వారా పెరికెడు గ్రామం అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగుతుందని నొక్కిచెప్పిన ఎమ్మెల్యే, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో విజయం సాధింపజేయాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాలు, మహిళా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. తీయని కథ ప్రచారంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయక్, నంగునూరు అశోక్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వార్డు సభ్యులు మహిళా సంఘాలను సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల దిశగా ప్రభుత్వం ముందుకు

**కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలి**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**

**తుంగతుర్తి, డిసెంబర్ 5,(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో ఎన్నుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న పిలుపునిచ్చారు. శుక్రవారం మండల



పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలకల మంజుల వెంకన్న గ్రామ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ... కార్యకర్తలు కష్టపడి పనిచేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. గ్రామాల్లో అభ్యర్థులు అందరితో సమన్వయం చేసుకొని గెలుపుకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ సకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం గ్రామ అభివృద్ధికి అధిక నిధులు తీసుకురావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థి మంజుల వెంకన్న మాట్లాడుతూ... మీ ఇంటి ఆడబిడ్డ గా ఈ గ్రామానికి సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

## గెలిపించండి.. కోతులను తరిమేస్తా..!

**గొట్టిపర్తి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెడ్డు వెంకటరమణ కృష్ణారావు**

**తుంగతుర్తి, డిసెంబర్ 5,(ప్రజా జ్యోతి):** గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే గ్రామస్తులకు కోతుల బెడద లేకుండా చేయడమే కాకుండా గ్రామానికి అన్నీ మౌలిక సదుపాయాలు



కల్పిస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తెడ్డు వెంకటరమణ కృష్ణారావు హామీ ఇచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో బిజెపి సిపిఎం మిత్రపక్షాలు బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెడ్డు వెంకటరమణ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎలాంటి అధికారంలో లేకుండా గత 40 సంవత్సరాలుగా ఈ గ్రామానికి అనేక విధాలుగా సేవలు అందించాలని తెలిపారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ గ్రామంలో ఉన్నటువంటి ఎలాంటి సమస్యనైనా శక్తి వంచన లేకుండా పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రస్తుతం ఏ పల్లె చూసినా కెసిఆర్ పాలననే ఉంటుందని పేర్కొన్నారు.

## మీరే నా బలం.. బలగం

గెలిపించండి తండాను అభివృద్ధి చేస్తా

స్వతంత్ర అభ్యర్థి గుగులోతు అచ్చమ్మ

**తుంగతుర్తి, డిసెంబర్ 5,(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను సర్పంచిగా గెలిపిస్తే ప్రజలకి ఇచ్చిన హామీ మేరకు తండాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి గుగులోతు అచ్చమ్మ అన్నారు. మండల పరిధిలోని రావులపల్లి



తండా ఎక్స్ రోడ్ గ్రామపంచాయతీ బిజెపి, బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుగులోతు అచ్చమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తనను సర్పంచ్ గా గెలిపించండి గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తా అని తెలిపారు. తండా ప్రజలు నా వైపే ఉన్నారని, వారిపై నాకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. నా బలం బలగం నా తండా ప్రజలేనని, నన్ను భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు సమన్వయం తో ముందు సాగాలని కోరారు.

# జనరల్ స్థానంలో దళిత బిడ్డను గెలిపించండి

సర్పంచ్ అభ్యర్థి చింతకుంట్ల మనోజ్ అభ్యర్థన

సమానత్వానికి నిలువెత్తు నిదర్శనం రావులపల్లి గ్రామం

**తుంగతుర్తి, డిసెంబర్ 5,(ప్రజా జ్యోతి):** గ్రామ అభివృద్ధి కోసం కులం, పక్షం, వ్యక్తిగత లాభాలు పక్కన పెట్టి జనరల్ స్థానంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చింతకుంట మనోజ్ ఓటర్లను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పరిధిలోని రావులపల్లి గ్రామం నుండి జనరల్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మనోజ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈసారి దళిత బిడ్డను సర్పంచ్‌గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మన గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన ఆశీస్సులతో సర్పంచిగా ఎన్నికైతే మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు కేతిరెడ్డి గోపాల్ రెడ్డి



సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని తెలిపారు. సమాజంలో ఉన్న ప్రతి వర్గానికి న్యాయం చేసే నాయకత్వం కావాలని కోరుకుంటూ నన్ను సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకున్నారని తెలిపారు. సర్పంచిగా గెలిస్తే సేవ భావనతో ముందుకు వస్తున్నానని, అధికారంలోకి వస్తే గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి తెలిపారు. నాయకుడిగా కాదు, మీ మనిషిగా ముందుకు వస్తున్నాను%ొ% మీ ఓటు నా భవిష్యత్ కాదు, మన గ్రామ భవిష్యత్" అని అభ్యర్థి ఓటర్లను కోరారు.గ్రామ పంచాయతీ రాజకీయాల్లో సమానత్వానికి నిలువెత్తు నిదర్శనం కావాలంటే జనరల్ స్థానంలో ఈసారి దళిత బిడ్డకు విజయం కట్టబెట్టాలని ప్రజలను వేడుకున్నారు.

# అభివృద్ధి సంక్షేమ దిశగా ముందుకు కాంగ్రెస్

**కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి: మార్కెట్ కమిటీ చైర్మన్ నూనముంతల విమల వెంకటేశ్వర్లు**

**గుండాల, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి):** గుండాల మండలంలోని మాసన్‌పల్లి మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనముంతల విమల వెంకటేశ్వర్లు ఇచ్చారు. అభ్యర్థి ఎలిపెద్ది అనురాధ రామ్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ: "మీ





గ్రామానికి చెందిన ఎలిపెద్ది అనురాధ రామ్ దయాకర్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం సీతారాంపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి, గ్రామ నాయకుల సమక్షంలో నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో సమన్వయంతో కృషి చేస్తే కాంగ్రెస్ విజయం ఖాయం అవుతుందని చెప్పారు. అభ్యర్థి గెలిస్తే స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మరిన్ని అభివృద్ధి నిధులు, సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయని హామీ ఇంటి ఆడబిడ్డగా, సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నాను. మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి" అని ప్రజలను అభ్యర్థించారు. గ్రామ అభివృద్ధి %-% సంక్షేమానికి ఓటు%ొ% కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపిద్దాం.

## ఎన్నికల సిబ్బందికి సహకరించాలి

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05(ప్రజాజ్యోతి):** టోకెన్స్ జారీ చేసిన ప్రతి ఒక్కరి నామినేషన్ పత్రాలు స్వీకరించటం జరుగుతుందని, అభ్యర్థులు ఆందోళన పడకుండా ఎన్నికల సిబ్బందికి సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.మఠంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.మఠంపల్లి



క్లస్టర్ లో మఠంపల్లి, గుండ్లపల్లి, రఘునాథపాలెం, చౌటపల్లి, బక్కమంతులగూడెం గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డ్ సభ్యుల నామినేషన్ పత్రాలు స్వీకరించటం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు సాయంత్రం 5 గంటలు దాటినా తర్వాత నామినేషన్ కేంద్రం ఆవరణలో ఉన్న ప్రతి ఒక్కరికి టోకెన్స్ జారీ చేయటం జరిగిందని అన్నారు. అభ్యర్థులు అందరు సిబ్బందికి సహకరిస్తే మరో కౌంటర్ ఏర్పాటు చేసి వేగవంతంగా వరుస క్రమంలో నామినేషన్ పత్రాలు తీసుకుంటామని తెలిపారు.అప్పటి వరకు అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా కూర్చునేందుకు కుర్చీలు, త్రాగునీరు లాంటి మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మంగ, ఎంపిడిఓ జగదీశ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేపాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఖరారు

**మునగాల డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):** రేపాల గ్రామ పంచాయితీలో రాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శుక్రవారం సమావేశం జరిగింది. గ్రామంలోని పార్టీ కార్యకర్తలు, కీలక నాయకులు కలిసి జరిగిన



ఈ సమావేశంలో సర్పంచ్ అభ్యర్థిగా బెజవాడ సీతారాములు పేరును ఏకగ్రీవంగా ఖరారు చేశారు. అభ్యర్థి ఎంపిక ప్రక్రియలో ఆర్కట్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమపంగు మోహన్ తదితర ప్రధాన నాయకులు సమన్వయం వహించారు. గ్రామ అభివృద్ధి, పల్లెప్రజల సంక్షేమం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నేతలు తెలిపారు. అభ్యర్థిని కాంగ్రెస్ శ్రేణులు ఏకగ్రీవంగా సమర్థిస్తున్నట్లు వెల్లడించడంతో, గ్రామ ప్రజలు కూడ సీతారాములు కి మద్దతు తెలపాలని పార్టీ నాయకులు కోరారు. రేపాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు అవకాశం ఇస్తే కృషి చేస్తానని అభ్యర్థి సీతారాములు తెలిపారు.

## మీరే నా బలం.. బలగం

**స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన మలిపెద్ది మమతా సురేందర్ రెడ్డి**

**గుండాల, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి):** గుండాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన మలిపెద్ది మమతా సురేందర్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ, ఇంకా 10 సంవత్సరాల సేవ



మిగిలి ఉన్నా ప్రజా సేవ కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజల అభివృద్ధి కోసం ముందుకు రావడం విశేషం. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వచ్చిన తాను సీతారాంపురం గ్రామంలో అభివృద్ధి ఆగిపోయిందన్న బాధతో, సేవ భావంతోనే సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని తెలిపారు. గ్రామ ప్రజలతో కలిసి గ్రామ ప్రగతికి కట్టుబడినట్లు ఆమె పేర్కొన్నారు. "గ్రామ సేవే నా ధ్యేయం%ొ% మీరు నన్ను ఆశీర్వదిస్తే మీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తాను" అని మమతా సురేందర్ రెడ్డి అన్నారు.

## బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

**బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ముద్దేపాక దానమ్మ నరసయ్య**

**ఆలేరు డిసెంబర్ 5 ప్రజా జ్యోతి:** స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముద్దేపాక దానమ్మ నరసయ్య బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం మాట్లాడుతూ ఓటు వేసి ఆశీర్వదించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు సుధీర్, మండల ప్రధాన కార్యదర్శి బీజాన బాలరాజు, నాయకులు దేశీయ రెడ్డి, సంఘీ స్వామి, చంద్రారెడ్డి , రాములు రామచంద్రయ్య ,రాజు, మక్బూల్ రమ్య, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు



# జోరుమీద బీఆర్ఎస్ ప్రచారం

**అభివృద్ధి కొనసాగాలంటే అభ్యర్థిని గెలిపించండి**

**తుంగతుర్తి, డిసెంబర్ 5,(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరిగి పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. అభివృద్ధి





పనులు, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాల్సిందేనని స్థానిక నాయకులు పిలుపునిచ్చారు. సర్పంచ్ అభ్యర్థులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, సంఘ ప్రతినిధులను కలిసి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార మార్గాలు చెబుతున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రహదారుల నిర్మాణం, నీటి సదుపాయాలు, విద్యుత్ వ్యవస్థ, పింఛన్లు, రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలను గుర్తు చేస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. గ్రామాభివృద్ధి కోసం బీఆర్ఎస్‌నే నమ్మాలి, అభివృద్ధి ఆగకుండా కొనసాగాలంటే సర్పంచ్ అభ్యర్థిని గెలిపించండి అని నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

**రావులపల్లి సర్పంచ్ అభ్యర్థి నన్నే బోయిన లింగయ్య**

**తుంగతుర్తి, డిసెంబర్ 5,(ప్రజా జ్యోతి):** గ్రామ అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం, ప్రజా సేవలను లక్ష్యంగా పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి




దిగుతున్నానని నన్నే బోయిన లింగయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లింగయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి దిశగా నడుస్తాయిని, పేదల సంక్షేమమే లక్ష్యమని ఆయన అన్నారు.ఈ ఎన్నికల్లో పార్టీని బలపరుస్తూ, అభివృద్ధికి ఓటేస్తూ, సర్పంచ్‌గా గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థి కోరారు.గ్రామ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్న నమ్మకంతో ఓటు హక్కును సద్వినియోగం చేయాలని ప్రజలు పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే ఆశీస్సులతో తండాను అభివృద్ధి చేస్తా

సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించండి:బానోతు నాగమ్మ

**తుంగతుర్తి, డిసెంబర్ 5,(ప్రజా జ్యోతి):** సర్పంచ్ గా ఎన్నికైతే ఎమ్మెల్యే మందుల సామెల్ ఆశీస్సులతో తండాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మండల పరిధిలోని ఏనేకుంట




తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బానోతు నాగమ్మ అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ...గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ గా ఎన్నికైతే తండా అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారం, జిల్లా నాయకుల మద్దతుతో తండా సమస్యలను పరిష్కరించి, గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు.తండా బిడ్డగా సేవ చేయడానికి వస్తున్నాను. పార్టీ కాకుండా మన గ్రామం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఒక అవకాశం ఇవ్వండి. ఓట్లతో నన్ను గెలిపిస్తే మాట తప్పకుండా పనిచేస్తా" అని ప్రజలకు పిలుపునిచ్చారు.

### గుర్జల్ తాండ శ్రీ ఆంజనేయ స్వామి
## ఆలయ నిర్మాణానికి భారీ విరాళాలు






**గాంధారి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని గుర్జాల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణం జరుగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం భక్తులు, గ్రామ పెద్దలు, స్థానిక దాతలు భారీగా విరాళాలు అందజేసి తమ సేవాభావాన్ని చాటిచెప్పారు. గురువారం రోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాతలు తమ వంతు సహకారాన్ని అందించారు. దాతలుగా బామన్ మల్కాన్ రూ.50,111/-, గజరాజ్ రూ.50,101/-, బిడల ప్రేమ్ సింగ్ రూ.25,111/-, బామన్ గంగా రామ్ రూ.20,000/-, మంజ గోపాల్ సింగ్ రూ.50,100/- రూపాయలను భక్తిపూర్వకంగా సమర్పించారు. అందిన విరాళాలు ఆలయ నిర్మాణ పనులకు వినియోగించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు..శ్రీ ఆంజనేయ స్వామి కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ భక్తులు నమస్కారములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో ఫ్రైడే డ్రైడే





**భిక్కనూరు, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)** బిక్కనూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ , జిల్లా ఇన్చార్జి వైద్యాధికారి దివ్య ఆదేశాలతో.. ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండడం వలన ఏర్పడే అనారోగ్య సమస్యలను గురించి అవగాహన కల్పిస్తూ, నీటి తొట్టెలలో నీరు నిలబ లేకుండా చేసుకోవాలని అన్ని పాత్రలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇలా మీరు నిలవ లేకుండా ఉండడం వల్ల దోమలు పుట్టకుండా అన్ని పాత్రలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇలా మీరు నిలవ లేకుండా ఉండడం వల్ల దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులనుండి తప్పించుకోవచ్చని సూచించారు. రామేశ్వర్ పల్లి గ్రామంలో వైద్యాధికారి అమిత, ఇస్సనపల్లి గ్రామంలో ఎమ్మెల్ హెచ్పి ప్రశాంత్, కచాపూర్ గ్రామంలో శ్యామల ఏఎన్ఎం, పెద్దమల్లారెడ్డి గ్రామంలో హేమలత లు పాల్గొని ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్



**కమ్మర్ పల్లి,డిసెంబర్ 5 ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రంతో పాటు చౌట్‌పల్లి క్లస్టర్‌లోని నామినేషన్ కేంద్రాలను సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మల్వియ శుక్రవారం రోజున తనిఖీ చేపట్టారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు తగిన ఏర్పాట్లు జరిగాయా లేదా అన్న దానిపై ఆయన అధికారులు నుంచి వివరాలు సేకరించారు. నామినేషన్ స్వీకరణ కౌంటర్లు,సీసీ కెమెరాల అమరిక,భద్రతా చర్యలు,క్యూలైన్ వ్యవస్థ,పోలీసు బందోబస్తు వంటి అంశాలను సబ్ కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులు ఏ చిన్న లోపం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండాలన్నారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా, సాఫీగా సాగేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజా శ్రీనివాస్,తాసిల్దార్ ప్రసాద్,ఎంపీఓ సదాశివ్, ఆర్ ఐ శరత్,కార్యదర్శి సంధ్య, అంగన్వాడీ టీచర్ యమున తదితరులు ఉన్నారు.

### సిరికొండ సర్పంచ్ రేసులో కమలం రంగు
### చిదురు గంగాధర్‌ను బిజెపి అధికారిక అభ్యర్థిగా ప్రకటించిన పార్టీ



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 5 (ప్రజా జ్యోతి)** సిరికొండ గ్రామ సర్పంచ్ పదవికి బరిలో చిదురు గంగాధర్‌ను అధికారికంగా బిజెపి అభ్యర్థిగా నిర్ణయించినట్లు కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు బాబురావు తెలిపారు. మొదట స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన గంగాధర్‌కు గురువారం రాత్రి జిల్లా బిజెపి అధ్యక్షుడు దినేష్ కులచారి కమలం కండువ కప్పి పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు.ఈ సందర్భంగా దినేష్ కులచారి మాట్లాడుతూ..“ఎమ్మెల్యే ఎన్నికల్లో నాకు సిరికొండ ప్రజలు, కార్యకర్తలు ఎలా కష్టపడి ఓట్లు వేయించారో, అదే ఉత్సాహంతో ఈసారి చిదురు గంగాధర్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి. ఈ విజయం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, ఎంపీ అరవింద్ గారికి సిరికొండ నుండి పంపే గెలుపు కానుక అవుతుంది. సిరికొండ నుంచి విజయ శంఖారం మొదలవాలి,” అని చెప్పారు. అభ్యర్థిని ప్రకటించడం వెంటనే బిజెపి నాయకులలో ఉత్సాహం కనిపించింది. గ్రామస్థాయిలో ప్రచార వ్యూహాలపై పార్టీ శ్రేణులు చర్చలు ప్రారంభించాయని సమాచారం.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉధ్యక్షుడు నక్క రాజేశ్వర్, సిరికొండ మండల బిజెపి అధ్యక్షుడు గుర్రం సంజీవ్,కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు ధర్పల్లి బాబురావు,జిల్లా నాయకుడు రాజేశ్వర్ రెడ్డి,వావిలాల అజయ్, బచ్చు మారుతి,సూర్నీడ గోపి, వాల్గోట్ సతీష్, కామాని కిరణ్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### వికలాంగుల సంఘం
## అధ్యక్షులు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్





**బాన్సువాడ ఆర్‌సి డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)** బీర్కూర్ మండల కేంద్రంలో చివరి రోజు శుక్రవారం కుమ్మరి సాయిలు సర్పంచ్ అభ్యర్థిగా బీర్కూరు ఇండిపెండెంట్ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు నామినేషన్ వేయడం జరిగింది. ఆయన కు వికలాంగులు సంఘీభావం తెలిపారు.

### నాగిరెడ్డిపేట్
## ఇంచార్జి ఎంపీవోగా ప్రకాష్
– బాధ్యతలు స్వీకరణ



**నాగిరెడ్డిపేట్, డిసెంబర్05 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ ఇంచార్జి ఎంపీవో గా ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు.ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన నాగిరెడ్డిపేట్ ఎంపీవో ప్రభాకర్ చారీను గురువారం జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడంతో ఆయన ను విధుల నుంచి తొలగించి ఇంచార్జ్ ఎంపీవోగా ఎల్లారెడ్డి మండలంలో ఎంపీవో గా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ ను అదనపు బాధ్యతలను ఉన్నతాధికారులు అప్పగించారు. దీంతో శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీవో గా ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు.

### నక్కలగుట్ట తాండలో
## సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఏకాగ్రీవం
శుభాకాంక్షలు తెలిపిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి





**నిజామాబాద్ రూరల్: డిశంబర్, 5 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం నక్కల గుట్ట తండా గ్రామ పంచాయతీ లో లకావత్ దేవి సింగ్ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నక్కలగుట్ట తండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ , ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఏకగ్రీవ ఎన్నుకోవడం చాలా సంతోషకరమని, ఏకగ్రీవమైన సర్పంచ్ వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. నక్కల గుట్ట తండా తో పాటు మూడు తండాలు ఐక్యంగా ఉండి ఏకాగ్రీవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు.ఏకగ్రీవం లకవత్ దేవి సింగ్ –సర్పంచ్ అంగోత్ సురేందర్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులుశ్రీనివాస్,చాంగుభాయి,లలితా బాయిరవి,సావిత్రి,చాంగు బిల్లా లకావత్.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంచెటి గంగాధర్ , గ్రామ పెద్దలు చందర్ నాయక్, రమేష్ నాయక్, నారాయణ ముని రామ్, రవి నాయక్ సుదర్శన్ మోబి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ జాంబోరీలో ఉత్తమ
## ఏ గ్రేట్ సాధించిన సత్యశోధక్ విద్యార్థులు








**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 4 (ప్రజా జ్యోతి)** ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జరిగిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 19వ జాతీయ జాంబోరీ, డైమాండ్ జూబ్లీ గ్రాండ్ ఫినాలిలో తెలంగాణ రాష్ట్రం తరపున నిజాంబాద్ జిల్లా సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలకు చెందిన 11మంది విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారని సత్యశోధక్ పాఠశాలకు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య తెలిపారు. పాఠశాలకు చెందిన స్కౌట్స్ విద్యార్థులు జి. అద్వైత్ రెడ్డి, యం. శ్రీవర్ధన్, బి.విష్ణు వర్ధన్, ఎ. రమనీష్, బి. స్నేహిత్ మరియు గైడ్స్ విద్యార్థులు యన్. స్నితిక రెడ్డి, జి. శ్రీనిధి,సి. హెచ్. స్వసిత, బి. రష్మిత, బి. పల్లవి, కె. శృతిక లు కలర్ పార్టీ, మార్చ్ పాస్ట్, క్యాంప్ క్రాఫ్ట్, అడ్వెంచర్ ఆక్టివిటీస్ (సహసకృత్యలు), జానపద నృత్యం, స్కిలోరమ మరియు స్థానిక సంప్రదాయాల ప్రదర్శనలలో తమ నైపుణ్యత ప్రదర్శించి ఉత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించడం జరిగిందన్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్ ఇతర ప్రముఖులు పాల్గొన్న ఈ జంబోరిలో తెలంగాణ రాష్ట్రం తరపున ఎంపికైన సత్యశోధక్ పాఠశాల విద్యార్థుల బృందం జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రేడ్ సాధించడం విశేషం అని అన్నారు. జాంబోరిలో పాల్గొన్న విద్యార్థులను స్కౌట్స్%డ%గైడ్స్ రాష్ట్ర కార్యనిర్వాహక శిక్షణ కమీషనర్లు జి. పరమేశ్వర్, జి.ప్రమోదిని తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధి కాయిత సాల్మన్, పాఠశాల గైడ్ కెప్టెన్ యస్. వనిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం పట్ల సత్యశోధక్ పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య ఆనందం వ్యక్తరిచారు.

### సిరికొండ మండలంలో
## పోలింగ్ స్టేషన్ల పరిశీలన వేగం పెరిగింది




**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 5 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల పరిధిలోని కొండాపూర్, సిరికొండ గ్రామాల పోలింగ్ కేంద్రాలను గురువారం సెక్టర్ ఆఫీసర్లు ఏవో నర్సయ్య, మిషన్ భగీరథ ఏఈ శివకుమార్ క్షుణంగా పరిశీలించారు. గ్రామాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న నేపథ్యంలో ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయా అనే దానిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. పోలింగ్ స్టేషన్లలో ర్యాంపు ఏర్పాటు, విద్యుత్ సరఫరా, తాగునీరు, శుభ్రత, భద్రతా ఏర్పాట్లు, భవనం అనుకూలత వంటి ప్రతి అంశాన్ని అధికారులు తీక్షణంగా పరిశీలించారు. వికలాంగ ఓటర్లు, వృద్ధులు, మహిళలు సౌకర్యంగా ఓటు వేయడానికి అవసరమైన అన్ని కనీస వసతులు సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే భవనాల చుట్టుపక్కల ఉన్న వాతావరణం కూడా పరిశీలించి, లోపాలుంటే వెంటనే సరిదిద్దాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో పంచాయతీ సెక్రటరీలు వినీల్, ప్రశాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అధికార యంత్రాంగం ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుండటంతో పోలింగ్ రోజు మరింత సజావుగా సాగనున్నట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

### మైలారం సర్పంచ్ అభ్యర్థి శ్రీమంతుల రాజు
## ప్రచారానికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం
– సిరికొండ మండల యువకాంగ్రెసు నాయకుడు ప్రవీణ్ వీర్ ఉదారత



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 5 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం మైలారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి శ్రీమంతుల రాజు ఎన్నికల ప్రచారానికి ఊపిరి పోసేలా కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షుడు ప్రవీణ్ వీర్ 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఎన్నికల వేళ గ్రామంలో పోటీ మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్న తరుణంలో యువకాంగ్రెసు నాయకుడి ఈ అడుగు రాజకీయ రంగంలో చర్చనీయాంశంగా మారింది. సహాయం అందజేస్తూ గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తున్న నిజమైన నాయకులను ప్రోత్సహించడం పార్టీ బాధ్యత అని ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సాయంతో ప్రచార కార్యక్రమాలు మరింత వేగం పొందనున్నాయని అభ్యర్థి రాజు తెలిపారు. తనకు అండగా నిలిచిన ప్రవీణ్ వీర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సోషల్ మీడియా రైటర్ కొల్లూరు రవీందర్, అయినాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృదే తమ లక్ష్యం
– సర్పంచ్ అభ్యర్థి హారిక అశోక్



**కమ్మర్ పల్లి డిసెంబర్ 5, ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రం సర్పంచ్ పదవికి శుక్రవారం రోజున హారిక అశోక్ నామినేషన్ దాఖలు చేశారు. ప్రజాభివృద్ధే తన ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, ప్రతి కుటుంబం అభ్యున్నతే దిశగా కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే గ్రామ పురోగతికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలు%–%సమాధానాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. ప్రజల ఆశీర్వాదమే నా బలం,మీ నమ్మకానికోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను”అని తెలిపారు.



# మంతూర్ గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తా

– సర్పంచ్ అభ్యర్థి పాల రామా గౌడ్







**రాయపోల్ డిసెంబర్ 5, (ప్రజా జ్యోతి):** రాయపోల్ మండలంలోని మంతూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఆదరించి గెలిపిస్తే మంతూరు గ్రామానికి ఎల్లప్పుడూ అండగా ఉండి సేవ చేస్తానని సర్పంచ్ అభ్యర్థి పాల రామా గౌడ్ అన్నారు ముమ్మరంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి గ్రామానికి బీసీ జనరల్ రావడం అదృష్టమని అన్నారు గ్రామ అభివృద్ధి కోసం తాను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకున్నానని, అవకాశం కల్పిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలబెట్టేందుకు కృతనిశ్చయంతో పని చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి కుటుంబం అవసరాలను అధ్యయనం చేసి, శాశ్వత పరిష్కారాలు తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతానని పేర్కొన్నారు. శుద్ధి నీటి సరఫరా, సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఆరోగ్య సదుపాయాలు, వీధిదీపాలు, ఇంటి పక్కన చెత్త సేకరణ వంటి ప్రాథమిక సౌకర్యాల పరంగా గ్రామం ఎలాంటి లోపాలు లేకుండా కృషి చేస్తానని పాల రామా గౌడ్ అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు, గ్రామంలో ఉన్న పోచమ్మ గుడి కి వెళ్లేందుకు ఇబ్బందిగా ఉ ఒడడంతో తన పొలం నుండి దారి ఇస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువకులు ఇతరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దుద్దెడను పరుగులు పెట్టిస్తా

సర్పంచ్ అభ్యర్థి గోనే శ్రీనివాస్



**కొండపాక, డిసెంబర్ 5.(ప్రజాజోతి):**–దుద్దేడాగ్రామ అభివృద్ధిని పరుగులు పెట్టించేలా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి గోనే శ్రీనివాస్ ప్రకటించారు. క్రమ సర్పంచిగా ఒక అవకాశం కల్పించి ఆదరించాలని అన్నారు గ్రామంలోని పలు వార్డులను సందర్శించిన ఆయన ప్రజల సమస్యలు, అవసరాలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు నిస్వార్థంగా ఎలాంటి లాభాపై తెలియకుండా ప్రజలకు అందుబాటులో ఉ ంటూ ప్రజల అవసరాలను తీర్చిందుకే తను కృషి చేస్తానన్నారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, మురికి కాలువలు, స్ట్రీట్ లైట్లు, పచ్చదనంఏ అంశం కూడా తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని శ్రీనివాస్ అన్నారు. "ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు చేరేలా చూస్తా. పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. ప్రజలు తమకు ఇస్తున్న ఆదరణ, ఆశీర్వాదాలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీ కలలను నిజం చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధి కోసం యువతతో కలిసి ప్రతి రోజు తలపెట్టిన కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం నింపుతున్నాయి.

# ఎన్నికల నామినేషన్ కేంద్రాల్లో ఏసీపీ పర్యటన కట్టుదిట్టమైన సూచనలు



**కోహెడ, డిసెంబరు 05 (ప్రజా జ్యోతి) :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో జరుగుతున్న 2025 మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారం తో శాంతియుతంగా ముగిసింది. చివరి రోజు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఏసీపీ సదానందం ప్రత్యేక పర్యటన నిర్వహించారు.కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్వాపూర్, శనిగరం, కోహెడ, సముద్రాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించి, అక్కడి పరిస్థితులు, నామినేషన్ స్వీకరణ ప్రగతిని సమీక్షించారు.పోలీసు సిబ్బందికి ఏసీపీ సదానందం కట్టుదిట్టమైన భద్రతా సూచనలు జారీ చేశారు.నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధిలో నిషేధిత ఉత్తర్వులు ఖచ్చితంగా అమల్లో ఉ ంచాలని, రద్దీ, గొడవలు, ఒత్తిడి ఏర్పడకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఆయన సూచనలతో పోలీసుల సమన్వయంతో నామినేషన్ ప్రక్రియ మొత్తం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిగా శాంతియుతంగా ముగిసిందని అధికారులు తెలిపారు.ఈ పర్యటనలో సీఐ శ్రీను, చైతన్య, కోహెడ ఎస్సై అభిలాష్, కానిస్టేబుల్స్ కొమురయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కొండపాకలో రాజకీయ వేడి

– భారీ బందోబస్తు మధ్య నామినేషన్ల స్వీకరణ



**కొండపాక డిసెంబరు 5 (ప్రజా జ్యోతి ):**–మండల కేంద్రమైన కొండపాకలో రాజకీయ వేడి ఏర్పడింది మూడోదశ ఎన్నికల కోసం నామినేషన్ల ప్రక్రియ చివరి రోజు శుక్రవారం కావడంతో కొండపాక క్లస్టర్ లోని వివిధ గ్రామ పంచాయతీల నుంచి అభ్యర్థులు భారీగా తరలివచ్చారు. అలాగే మండల కేంద్రమైన కొండపాకలో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు తమ బలాన్ని చూపించడం కోసం భారీగా తరలించడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. గ్రామంలో ఒక వర్గానికి చెందిన వారు మరొక వర్గం వారిపై ఇవర్గాలవారు అధికారులకు ఫిర్యాదు చేసుకోవడంతో రాజకీయ ఘర్షణ ఏర్పడే పరిస్థితి ఏర్పడ్డాయి. గజ్వేల్ ఏసిపి నర్సింలు తొగుట సిఐ లతీఫ్ కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ లతో పాటు ప్రత్యేక పోలీసు బలగాలు గ్రామానికి చేరుకుని నిబంధనల మేరకు చర్యలు చేపట్టారు. ఎన్నికల నిబంధన ప్రకారం ఎలాంటి కార్యక్రమాలు చేయకూడదని నామినేషన్ వేసే సందర్భంలో నిబంధనల ప్రకారం వెళ్లాలని సూచించారు.

# డప్పు-సప్పుల్ల నడుమ బీఆర్ఎస్ అభ్యర్థి మంద లక్ష్మి రాజయ్య నామినేషన్

**కోహెడ, డిసెంబరు 05 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న మంద లక్ష్మీ రాజయ్య శుక్రవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ దుకాణాల సముదాయం వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ డప్పు%–%సప్పుల నడుమ అంబేద్కర్ విగ్రహం మీదుగా నామినేషన్ కేంద్రం వరకు శోభాయమానంగా సాగింది.ర్యాలీలో గ్రామ మహిళలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ సర్పంచ్‌లు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభ్యర్థికి మద్దతుగా శ్రేణులు నినాదాలు చేస్తూ ముందుకు సాగడం ఆకర్షణగా నిలిచింది.నామినేషన్ కేంద్రానికి చేరుకున్న అనంతరం మంద లక్ష్మీ రాజయ్య ఎన్నికల అధికారులకు పత్రాలను సమర్పించారు. ప్రజా మద్దతుతో ముందుకు సాగడానికి విశ్వాసం కలిగినట్లు, గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యమని ఆమె అనంతరం చెప్పారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఈ కార్యక్రమం ఉ త్సాహాన్ని నింపింది.



# సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

– కాన్గల్‌లో వాల్ పోస్టర్ విడుదల చేసిన సీఐటీయూ హమాలి కార్మికులు



**తొగుట డిసెంబర్ 05,(ప్రజాజ్యోతి):** సీఐటీయూ ఆద్వర్యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిద్ధిపేట జిల్లా తొగుట మండలం కాన్గల్ గ్రామంలో సీఐటీయూ హమాలి కార్మికులు శుక్రవారం వాల్ పోస్టర్ విడుదల చేసారు. అనంతరం హమాలి కార్మిక సంఘం మండల నాయకులు మాదారం బాల్ రాజు మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభలు ఈ నెల 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న మెదక్ పట్టణంలో జరిగే కార్మిక మహా ప్రదర్శన బహిరంగ సభకు మండలంలోని హమాలి కార్మికులు, అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. హమాలీ కార్మికులు నిరంతరం పనిచేయడం వలన ప్రభుత్వాలకు అనేక రూపాలలో ఆదాయాలు వస్తున్నాయని, కానీ హమాలీ కార్మికుల రక్షణ కొరకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలమౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలి కార్మికులకు ప్రమాదాలు జరిగితే ఎలాంటి రక్షణ లేకుండా పోతుందని, వెంటనే హమాలి కార్మికుల వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు. హమాలి కార్మికులకు రిటైర్ అయిన తర్వాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఐకెపి, సొసైటీ కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు హమాలి డబ్బులను పెరుగుతున్న ధరలకు అనుకూలంగా ప్రభుత్వాలే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని, వీటివల్ల కార్మికులు అనేక హక్కులను కోల్పోయి బానిసలుగా మారే ప్రమాదం ఉందన్నారు. మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 7 న జరిగే బహిరంగ సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ హమాలి కార్మికులు మల్లయ్య, సతీష్, రాములు, చిరంజీవి, కనకయ్య, స్వామి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల

# ప్రవర్తన నియమాలను పాటించాలి

– నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

– జిల్లా ఎస్పి శ్రీనివాస రావు



**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 05:** మూడో విడత చివరి రోజు స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని శు క్రవారం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. మూడో విడతలో భాగంగా నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న గ్రామ పంచాయతీలు, వార్డుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో నిబంధనలు అమల్లో ఉ ంటాయని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో అనవసర గొడవలు, అవాంఛనీయ చర్యలకు పాల్పడే వ్యక్తులపై ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అభ్యర్థులు మరియు వారి అనుయాయులు ఎన్నికల ప్రవర్తనా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, కూల్చారం ఎసై హమ్మద్ మోహినొద్దీన్, సిబ్బంది ఉన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగ కుమ్మరి పరమేష్ నామినేషన్ దాఖల్



**నారాయణఖేడ్ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి )** సంగారెడ్డి జిల్లాఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి పరమేష్ బి ఆర్ ఎస్ పార్టీ తరపున శుక్రవారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్ మాట్లాడుతూ.... గత మూడుసార్లుగా గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించారాని అన్నారు. నాలుగవసారిగా గ్రామ ప్రజల మద్దతుతో నామినేషన్ వేశామన్నారు. గ్రామంభివృధి కోసం కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే యం భూపాల్ రెడ్డి సహకారం తో గ్రామానికి రోడ్లు, మంచి నీటి వసతి, లైట్స్, మురికి కాలువలు తదితర అభివృద్ధి పనులు చేస్తానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజలకు అందే విధంగా చూస్తానన్నారు. అం తకుముందు గ్రామ ప్రజలతో కలసి వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు , బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా పల్లకి సేవ పల్లకి సేవ

– ఆకట్టుకున్న నృత్యాలు – స్వాగతం పలికిన మహిళ భక్తులు





**జహీరాబాద్, డిసెంబర్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ ఝరాసంగం మండలం లోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం లో సోమవారం ఉదయం దత్తాత్రేయ స్వామి వారి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఉదయం 11:20 నిమిషాలకు ప్రారంభమైన పల్లకి సేవ మధ్యాహ్నం 3 గంటల వరకు శోభా యాత్ర కొనసాగింది. బర్దిపూర్, పరిసరాలకు చెందిన మహిళా భక్తులు నిండు కలశము లతో పల్లకి సేవకు స్వాగతం పలికారు. పల్లకి సేవకు దత్తాత్రేయ స్వామి వారికి దర్శించు కుని మొక్కులు చెల్లించుకున్నారు. భజన సంకీర్తనలు, మంగళ వాయిద్యాల మధ్య సాగిన పల్లకి సేవ కార్యక్రమంలో కర్ణాటక చాంగులేర్ కు చెందిన కళాకారులు చేసిన దండకాలు, ఖడ్గాలు, భజన కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. శుక్రవారం 11 వరకు భజన సంకీర్తనలు కొనసాగాయి. కర్ణాటక బీదర్ కు చెందిన విద్యార్థులు నృత్యాలు భక్తులను మంత్రముగ్ధులు చేశాయి. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహా రాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్, గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, బి, కృష్ణ, కోట శ్రీనివాస్, దత్తు స్వామి, నాగన్న పాటిల్, కోట ఆశన్న, బోయిని ఎల్లన్న, వడ్ల సంగమేశ్వర్, న్యాలకాంటి దత్తు, తగు ఏర్పాట్లు చేశారు. వైదిక పాఠశాల విద్యార్థులు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# కాల్చవద్దు.. కుళ్ళింపజెయాలి

– మండల వ్యవసాయ అధికారిని దీపిక, లక్ష్మి

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** భూసారాన్ని పెంచే లక్ష్యంతో నర్సాపూర్ గ్రామంలోని వరి కోత పూర్తయిన పొలాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారిని దీపిక, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మి రైతులతో కలిసి పంట పొలాలను సందర్శించారు. వాటి అవశేషాల నిర్వహణపై రైతులకు పలు సూచనలు చేశారు. పంటను కాల్చి వేయడం వలన వాటిలో ఉన్న జీవసత్వం నశించడంతోపాటు వాయు కాలుష్యం ఏర్పడుతుందన్నారు. 'సింగిల్ సూపర్ ఫాస్పేట్, యూరియా ఉపయోగించి పంట అవశేషాలను కుళ్ళింపజేయాలని సూచించారు. రాబోయే కాలంలో పంట దిగుబడి అధికంగా పెరుగుతుందని తెలిపారు. ఎకరానికి 50 కేజీల ఎస్ఎస్పి, 10 కిలోల యూరియాను వరి కొయ్యల అవశేషాలపై సమానంగా చల్లాలని చెప్పారు. దీని ద్వారా కేవలం 20,30 రోజుల్లోనే వరి కొయ్యల అవశేషాలు పూర్తిగా కుళ్ళిపోయి భూమికి సేంద్రియ ఎరువుగా మారుతాయని వివరించారు. వ్యవసాయ అధికారుల వెంట రైతులు ఉన్నారు.



# మల్లుపల్లిలో అక్రమ మద్యం పట్టివేత



**మిరుదొడ్డి, డిసెంబర్ 5, (ప్రజా జ్యోతి ) :** అక్రమంగా మద్యం నిల్వ ఉంచితే చర్యలు తప్పవని మిరుదొడ్డి సబ్ ఇన్స్పెక్టర్ సమత అన్నారు. శుక్రవారం అక్రమ మద్యం రవాణా, నిల్వపై దృష్టి సారించిన పోలీసులు నమ్మదగిన సమాచారంతో మల్లుపల్లి గ్రామంలో దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన గరిపల్లి లక్ష్మణ్ ఇంటి వద్ద సోదా చేపట్టి 12.39 లీటర్ల అక్రమ మద్యంను గుర్తించి స్వాధీనపర్చుకున్నారు. ఈ ఘటనపై ఎస్సై సమత కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

సర్పంచ్ అభ్యర్థి షేక్ అల్లి







**దౌల్తాబాద్, డిసెంబర్ 05: ( ప్రజా జ్యోతి )** గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హమ్మద్ నగర్ సర్పంచ్ అభ్యర్థి షేక్ అల్లి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని హమ్మద్ నగర్ గ్రామపంచాయతీ అభ్యర్థి షేక్ అలీ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అహ్మద్ నగర్ గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ఉన్నటువంటి సమస్యలన్నిటిని పరిష్కరించి గ్రామ రూపురేఖలను మారుస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు అన్నిటిని గ్రామ ప్రజలతో గ్రామాభివృద్ధి చేస్తానని సూచించారు.

## ఎన్నికల ప్రక్రియను

# సజావుగా నిర్వహించాలి

సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్

**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 05 :** మండలాల్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ తనిఖీ చేశారు. శుక్రవారము కూల్చారం మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ను పరిశీలించారు. ఎన్నికలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వికరణ కేంద్రాలను పరిశీలించారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాల ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. అవసరమైన వారికి హెల్ప్ డెస్క్ ద్వార సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరిం చేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కలిపించాల న్నారు. వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉ ంటుందని సూచించారు. ఆమె వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.





## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

• కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 5(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల దేవేందర్, తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బర్మ ప్రవీణ్, దుండిగల్ మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసి శ్రీకాంత్, నాయకులు గంగయోల వెంకటేష్, బోగారం వెంకటేష్, గరిసె సతీష్, మంత్రి రఘునాథ్, గంగయోల రాకేష్, చింతల రాజు యాదవ్, పోశెట్టి భిక్షపతి, యాదగిరి యాదవ్, సాయినాథ్, మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్లలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

### దోమ, కుల్కచర్ల మండలాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే





**పరిగి, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** గ్రామపంచాయతి ఎన్నికల నామినేషన్ల సందర్భంగా దోమ, కుల్కచర్ల మండలాల్లో మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పలు గ్రామాలను సందర్శించారు. దోమ మండలం బడేంపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులుగా భోజ్యా నాయక్, గంజిపల్లి గ్రామంలో మంజుల, బిక్కిబాయ్ నామినేషన్ కార్యక్రమాల్లో మహేష్ రెడ్డి పాల్గొన్నారు. అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాలని సూచించారు. అదే మండలంలోని ఊటుపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో పారదర్శకత, శాంతి భద్రతలు కాపాడేలా అందరూ ముందుకు రావాలని అన్నారు. కుల్కచర్ల మండలంలో సర్పంచ్ అభ్యర్థులు మాలే కృష్ణయ్య గౌడ్, మాలే నారాయణ గౌడ్ నామినేషన్ కార్యక్రమాల్లో పాల్గొన్న మహేష్ రెడ్డి అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. గ్రామ అభివృద్ధి, పల్లె ప్రగతి కోసం బలమైన నాయకత్వం అవసరమని ఆయన అన్నారు. గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమాలకు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు భారీగా హాజరయ్యారు.



## రంగాపూర్, బర్కత్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తల జోష్

### –నామినేషన్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





**పరిగి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని రంగాపూర్, బర్కత్ పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బల పరిచిన సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమాలు శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. రంగాపూర్ గ్రామం నుండి కరణం మందాకిని అరవింద్‌రావు, బర్కత్‌పల్లి నుంచి భ్రమరాంబిక విశ్వనాథ్ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని అభ్యర్థులకు అభినందనలు తెలి పారు. గ్రామాభివృద్ధికి పక్కా ప్రణాళికలు, ప్రజల నమ్మకమే తమ బలం అని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమం:ఇవి రెండూ బీఆర్ఎస్ పాలనలోనే సాధ్యమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

## దౌలాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ప్రచారం వేగం పెంచారు



**యాలాల్ డిసెంబర్ 5 ప్రజాజ్యోతి :** దౌలాపూర్ గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి విజయనిర్మల శు క్రవారం భారీ ర్యాలీతో ప్రచారాన్ని కొనసాగించారు గ్రామంలోని ప్రధాన వీధులన్నీ సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు నీటి సరఫరా డ్రైనేజ్ సదుపాయాలు మహిళల స్వయం సహాయ సమూహాలకు మరింత బలపరచడం



వంటి అభివృద్ధి హామీలు ఇస్తూ ప్రజల మద్దతు కోరారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి తమ మద్దతు ప్రకటించారు ప్రజల అభ్యున్నతే తన లక్ష్యం అని గ్రామంలో పెండింగ్ లో ఉన్న అన్ని పనులను ప్రాధాన్యంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు సాయంత్రం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ప్రజలు ఉత్సాహంగా స్పందించడంతో ప్రచారం మరింత సాగింది దౌలాపూర్ సర్పంచ్ విజయనిర్మల హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పి ఐ సి ఎస్ చైర్మన్ వడ్డె రాములు మాజీ మెంబర్లు గ్రామస్తులు బీర్జాపూర్ గౌడ్ ర్యాలీలో పాల్గొనడం జరిగింది

## భారతీయ ప్రాచీన వైద్య విధానాలకు పూర్వవైభవం తథ్యం: ఆలే శ్యామ్ కుమార్

• కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో ఆయుఃవృద్ధి వెల్‌నెస్ క్లినిక్ ప్రారంభం
• అందుబాటులోకి హోమియో, న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపీలు





**శేరిలింగంపల్లి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):** భారత్ లో ప్రాచీన వైద్య విధానాలకు తిరిగి ఆదరణ లభిస్తుండటం శుభ సూచకమని అఖిల భారత ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ పేర్కొన్నారు.కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుఃవృద్ధి హోమియోపతిక్ అండ్ వెల్‌నెస్ క్లీనిక్ ని ఆయన లాంఛనంగా ప్రారంభించి,సంస్థ లోగోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయుఃవృద్ధి వ్యవస్థాపకురాలు డాక్టర్ సింధు భైరవి, ఫైనాన్స్ డైరెక్టర్ మనోహరి, మ్యూజిక్ థెరపిస్ట్ వశిష్ట రామ్, సలహాదారులు చింతకింది గోవర్ధన్ గౌడ్ లను ఆలె శ్యామ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. శేరిలింగంపల్లి ప్రాంత వాసులకు అధునాతన హోమియోపతి సేవలతో పాటు న్యూట్రిషనల్, యోగ,మ్యూజిక్ థెరపిలను అందుబాటులోకి తీసుకురావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడ్డప్పుడు ప్రాథమిక దశలోనే ఆయుర్వేదం,హోమియోపతి లాంటి సాంప్రదాయ వైద్యంను ఎంచుకోవాలని సూచించారు. భారతీయ జీవన విధానంలో ప్రాచీన వైద్య విధానాలు ఎన్నో అందుబాటులో ఉండేవని అందులో విశిష్టమైనది మ్యూజిక్ థెరపీ అని అన్నారు.రాగాలను ఉపయోగించి రోగాలను నయం చేసే ప్రాచీన పద్ధతి కాలక్రమంలో కనుమరుగైనప్పటికీ ఇటీవల మళ్లీ ప్రాధాన్యతను సంతరించుకోవడం గొప్ప విషయమని అన్నారు. కరోనా తర్వాత మన ప్రాచీన సాంప్రదాయ వైద్య విధానానికి తిరిగి ఆదరణ లభిస్తుండడం, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం మనకెంతో గర్వకారణమని అన్నారు.

వెల్‌నెస్ సెంటర్ లోని వివిధ విభాగాలను అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్,ఎస్బిఐ రిటైర్డ్ ఏజీఎం బాల్ద అశోక్,యోగా శిక్షకులు, సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్,ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్రరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా,సంక్షేమ సంఘాల నాయకులు,స్థానికులు హోమియో వైద్య ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేర్కొంపల్లిలో ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకటేష్





**యాలాల్ డిసెంబర్ 5 ప్రజాజ్యోతి :** పేర్కొంపల్లి గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి వెంకటేష్ శుక్రవారం భారీ ర్యాలీతో ప్రచారాన్ని కొనసాగించారు గ్రామంలోని ప్రధాన వీధులన్నీ సందర్శిస్తూ ప్రజల సమస్య లను తెలుసుకున్నారు నీటి సరఫరా డ్రైనేజ్ సదుపాయాలు మహిళల స్వ యం సహాయ సమూహాలకు మరింత బలపరచడం వంటి అభివృద్ధి హామీలు ఇస్తూ ప్రజల మద్దతు కోరారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి తమ మద్దతు ప్రకటించారు ప్రజల అభ్యున్నతే తన లక్ష్యం అని గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను ప్రాధాన్యంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు సాయంత్రం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ప్రజలు ఉత్సాహంగా స్పందించడంతో ప్రచారం మరింత సాగింది పేర్ కంపల్లి సర్పంచ్ వెంకటేష్ హామీ ఇచ్చారు.

## గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ 12వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది

• హైడ్రాలో మేమూ శస్త్రచికిత్స వైద్యుల్లానే సమాజంలో ఉన్న ట్యూమర్లను తొలగిస్తూ,
• ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ ఆస్తులను రక్షిస్తున్నాం ఏ.వి.రంగనాథ్, ఐపీఎస్, కమిషనర్, హైడ్రా
• గత 15 నెలల్లో 60,000 కోట్ల ప్రభుత్వ ఆస్తులను హైడ్రా రక్షించింది వచ్చే ఏడాదిలో? 1 లక్ష కోట్లు లక్ష్యం: ఏ.వి. రఘునాథ్





**శేరిలింగంపల్లి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):** క్యాన్సర్ అవగాహన, ప్రాథమిక నిర్ధారణ, చికిత్స సహాయం, పునరావాసం, పరిశోధనలకు అంకిత మైన భారతదేశ ప్రముఖ లాభాపేక్ష రహిత సంస్థ లలో ఒకటైన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ గురువా రం రాత్రి దాని 12వ వార్షికోత్సవాన్ని జూబ్లీహిల్స్ లోని హోటల్ దస్పల్లా, ఫోరమ్ హాల్‌లో ఘనంగా నిర్వహించింది.యశోదా హాస్పిటల్‌లో సర్జికల్ & రోబోటిక్ ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్, క్లినికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డా.చినబాబు సుంకవల్లి స్థాపించిన ఈ ఫౌండేషన్, శాస్త్రీయ నూతన ఆవిష్కరణలు, సాంకేతికత ఆధారిత అవగాహన కార్యక్రమాలు కమ్యూనిటీ ఆరోగ్య జోక్యాల ద్వారా క్యాన్సర్ భారాన్ని తగ్గించే గ్లోబల్ ఉద్యమంగా మారింది. ఈ సంద ర్భంగా డా.చినబాబు సుంకవల్లి మాట్లాడుతూ... 2026 ఫిబ్రవరి నుండి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలను అమలు చేయడానికి మేఘాలయ, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వాలతో రెండు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. అవసరం లో ఉన్న వారికి క్యూర్, కేర్ & కంపాషన్ అందిం చాలనే మహోన్నత లక్ష్యంతో ప్రారంభమైన ఈ సంస్థ, సంవత్సరాలుగా విద్య, ప్రాథమిక నిర్ధారణ, సమయానికి చికిత్స, పునరావాసం, ఆధునిక పరిశోధనల ద్వారా క్యాన్సర్ నిర్మూలన వైపు కదిలే సమగ్ర ఆరోగ్య ఉద్యమంగా ఎదిగిందని అన్నారు. గత 12 ఏళ్లలో 130 దేశాల్లో 1.4 కోట్ల మంది జీవితాలను స్పృశించడం ఈ సంస్థ యొక్క ప్రపంచవ్యాప్త విస్తరణకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.వి. రంగనాథ్,ఐపీఎస్, హైడ్రా కమిషనర్,అతిథులుగా డా.షైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ (రిటైర్డ్), తెలంగాణా మాజీ ముఖ్య కార్యదర్శి,గారెత్ విన్ ఓవెన్, బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్, హైదరాబాద్ హాజరయ్యారు.200 మందికి పైగా హాజరైన సభను ఉద్దేశించి మాట్లాడిన ఏ.వి.రంగనాథ్,ముందుగా మాట్లాడిన ప్రొఫ్. అరుణ్ తివారీ ప్రసంగానికి అనుసరించి,డా.చినబాబు క్యాన్సర్ లేని సమాజం కోసం శస్త్రచికిత్స వైద్యుడిగా పనిచేస్తున్నట్లే, మేము హైడ్రాలో సమాజంలోని ట్యూమర్లను ఆక్రమణదారులను తొలగిస్తూ ప్రభుత్వ ఆస్తులను రక్షిస్తున్నాం. ప్రజల భద్రత,సమృద్ధి సుస్థిరత కోసం పనిచేస్తున్నాం అని అన్నారు.హైడ్రా ఏర్పడి 15 నెలల్లో ?60,000 కోట్ల ప్రభుత్వ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకున్నామని,ప్రజల విశేష స్పందనతో వచ్చే ఏడాదిలో ?1 లక్ష కోట్ల ఆస్తులను రక్షించడం లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.ప్రభుత్వ ఆస్తులను తిరిగి తెచ్చుకోవడం మాకు ఎంతో సంతృప్తినిస్తుంది అది ఒక ఫీల్–గుడ్ ఫ్యాక్టర్ అని చెప్పారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా.చినబాబు సుంకవల్లి పని తనకు ప్రేరణనిస్తుందని కూడా అభిప్రాయపడ్డారు. డా.జోషి,గారెత్ విన్ ఓవెన్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ చేపడుతున్న అవగాహన,స్క్రీనింగ్ కార్యక్రమాలను మెచ్చుకున్నారు. ప్రొఫ్.అరుణ్ తివారీ,డా.చినబాబు క్యాన్సర్ లేని సమాజం కోసం ఎలా పనిచేస్తున్నారో,అలాగే ఏ.వి.రంగనాథ్ ఆక్రమణలేని ప్రభుత్వ ఆస్తుల కోసం పనిచేస్తున్నారని వివరిస్తూ,హైడ్రా కమిషనర్‌ను ముఖ్య అతిథిగా ఎందుకు ఎంపిక చేశారో వివరించారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెరికి చెరువును పరిశీలించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

– 60 ఎకరాల్లో విస్తరించి ఉండాల్సిన చెరువు సగానికి పైగా కబ్జా కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. – కవిత కామెంట్స్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్– మల్కాజ్ గిరి జిల్లాలో రెండో అతిపెద్ద చెరువైన పరికి చెరువును పరిశీలించాం. ఈ చెరువు 62 ఎకరాలు ఉంటే ఇప్పుడు మాత్రం 16 ఎకరాలకు కుదించుకుపోయింది. చుట్టు పక్కల వాళ్లు చెరువు పరిరక్షణ కోసం ఎన్నో కేసులు పెట్టారు. కానీ పొలిటికల్ మేనేజ్ మెంట్ చేస్తూ చెరువు తినేశారు. దీనిలో అన్ని పార్టీల వాళ్లు ఉన్నారు. ఇప్పటికీ కూడా ఇక్కడ నిర్మాణంలో ఉన్న ఇళ్ల పహానీలు చూస్తే ఎఫ్టీఎల్‌లో ఉన్నట్లు చూపిస్తున్నాయి. ఎఫ్టీఎల్ లో ఉన్నప్పటికీ నిర్మాణాలకు ఎలా అనుమతిస్తున్నారు? ఎఫ్టీఎల్ అని రాసి ఉన్న రాళ్లను కూడా రియల్ ఎస్టేట్ మాఫియా భయం లేకుండా తీసేసింది. హైడ్రా కమిషనర్ కచ్చితంగా దీనిపై చర్యలు తీసుకోవాలి. ఇక్కడి ఎమ్మెల్యే గతంలో టీడీపీ లో ఉండి బీఆర్ఎస్ లోకి వచ్చారు. రేపు ఎక్కడ ఉంటారో తెలియదు? ఆయన అండదండలతోనే చెరువు కబ్జా జరిగింది. ఇప్పుడు నిర్మాణంలో ఉన్న చాలా ఇళ్లు ఎఫ్టీఎల్ లోనే కడుతున్నారు. హైడ్రా కమిషనర్ వాటిని కూల్చేయాలి.

పేదవాళ్ల ఇళ్లే కాదు, పెద్ద వాళ్ల ఇళ్లను కూడా కూల్చేస్తామని మెసేజ్ ఇవ్వాలి. పెరికి చెరువును హైడ్రా కమిషనర్ కాపాడాలని కోరుతున్నా. ఈ చుట్టు పక్కల అపార్ట్ మెంట్స్ ఉన్న ఉన్నాయి. వాటికి పార్క్ స్థలాన్ని రియల్ ఎస్టేట్ ఇవ్వాల్సి ఉంటుంది. మున్సిపల్ కు ఇవ్వాల్సిన గిఫ్ట్ డీడీని కూడా వాయిలేట్ చేస్తున్నారు. అయిన సరే మున్సిపల్ అధికారులు పట్టించుకోవటం లేదు. రియల్ ఎస్టేట్ మాఫియాతో ఎందుకు అంత అండర్ స్టాండింగ్ ఉందో చెప్పాలి? పెరికిచెరువు కాపాడటంలో నేను ముందుంటాను. హైడ్రా కమిషనర్ కూడా పరికి చెరువును కాపాడాలని కోరుతున్నా.

## పలు సమస్యలపై జిహెచ్ఎంసి అధికారులతో పాదయాత్ర

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, నెహ్రూనగర్ లలో పలు సమస్యలపై, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం,శానిటేషన్ విభాగం,విద్యుత్ విభాగం,జిహెచ్ఎంసీ స్ట్రీట్ లైట్స్,అర్బన్ ఫారెస్ట్ విభాగం,జలమండలి అధికారులతో కలిసి విస్తృతంగా పాదయాత్ర చేపట్టిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజలు నూతన సివరేజి పైప్ లైన్ ఏర్పాటు చేసి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని చేసిన ఫిర్యాదు మేరకు అతి త్వరలో ప్రత్యేక దృష్టి సారించి నూతన పైప్ లైన్లను ఏర్పాటు చేసేందుకు వాటర్ వర్క్స్ అధికారులతో చర్చించి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.సీసీ రోడ్లు దాదాపుగా పూర్తవ్వగా మిగిలిన రోడ్లు త్వరలో ప్రారంభించి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్యం పనులలో భాగంగా చెత్త సేకరణ పై ఆరా తీశారు. త్రాగునీటి క్లోరినేషన్ దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, నూతన స్ట్రీట్ లైట్స్, ఐ మాస్ లైట్స్ ను దశల వారిగా ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. నెహ్రూ నగర్ కబురుస్తాన్‌లో పెరిగిన చెట్లను,కొమ్మలను తొలగించమని యబీడీ సిబ్బందికి ఆదేశించారు.అనంతరం రేషన్ షాప్ లో స్థానిక ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎంహెచ్‌ఓ శ్రీకాంత్ రెడ్డి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఈఈ శిరీష,డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్,వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ స్ట్రీట్ లైట్స్ ఏఈ లిఖిత, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్,మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,గోపినగర్ అంబేద్కర్ భవన్ అధ్యక్షులు రమేష్, ముంతాజ్ బేగం, మహేందర్ సింగ్,నరసింహ,నరసింహ రెడ్డి,పిల్లి యాదగిరి,దస్తగిరి,అలీం, ఖాదర్ ఖాన్,గౌతమ్, నరేందర్,మహేష్, నాందేవ్, షైబాజ్, వినయ్, విజయ్, సల్మాన్,విద్యుత్, యూబీడి,శానిటేషన్ సంబంధిత సిబ్బంది స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను భాగస్వాములను చేస్తూ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా త్వరితగతిన పనులను చేపట్టాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** జీహెచ్ఎంసీ జంట సర్కిలైన కుత్బుల్లాపూర్ & గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయాలలో నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం 10 కోట్ల రూపాయలు మంజూరు కాగా, కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో 3.50 కోట్ల రూపాయలు మంజూర వగా, జంట మున్సిపల్ సర్కిల్లో పరిధిలోని పలు కాలనీలలో చేపట్టవల సిన రోడ్డు నిర్మాణ పనులు, స్మశాన వాటికల అభివృద్ధి పనులు, పార్కుల అభివృద్ధిపై ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మంజూరైన నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు, స్మశానవాటికల అభివృద్ధి, పార్కుల అభివృద్ధి వంటి పనులలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా త్వరితగతిన పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో గాజుల రామారం ఉప కమిషనర్ మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఈఈ లు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ గా అంబటి జోజిరెడ్డి

కరీంనగర్, డిసెంబర్ 5 ( ప్రజాజ్యోతి)
ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (AIFB) పార్టీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో గురువారం జోజిరెడ్డిని ఏకగ్రీవంగా రాష్ట్ర కన్వీనర్ గా ఎన్నుకున్నారు. పార్టీ కార్యక్రమాలను, ప్రజా ఉద్యమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు జోజిరెడ్డిపై జాతీయ నాయకత్వం పూర్తి విశ్వాసం ఉంచినట్లు స్పష్టమవుతోంది.



అంబటి జోజిరెడ్డి సుభాష్ చంద్రబోస్ స్థాపించిన, వామపక్ష జాతీయవాద భావజాలంతో ముందుకెళ్తున్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.అంబటి జోజిరెడ్డి స్వస్థలం తెలంగాణలోని కరీంనగర్..రాజకీయ నాయకుడిగా, సామాజిక కార్యకర్తగా కొనసాగుతూనే, ఆయన వృత్తిపరంగా వ్యాపారవేత్తగా ఉన్నారు.ఆయన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి (తెలంగాణ ఎన్నికలు 2023లో) ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోటీలో నిలిచారు.
పగతంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన ఆయన, ఇప్పుడు రాష్ట్ర కన్వీనర్గా మరింత పెద్ద బాధ్యతను స్వీకరించారు. రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలోపేతం, బోస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై ఆయన దృష్టి సారించనున్నారు.ఈ సందర్భంగా
అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ కు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.జోజిరెడ్డి నాయకత్వంలో ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్రంలో తన రాజకీయ ప్రస్థానాన్ని మరింత వేగవంతం చేస్తుందని, ప్రజల గొంతుకగా నిలుస్తుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కన్నాపూర్ సర్పంచ్ ఏకగ్రీవం

జగిత్యాల రూరల్ ప్రజా జ్యోతి,డిసెంబర్ 5
జగిత్యాల రూరల్ మండలం కన్నపూర్ గ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవంగా కావడంతో కన్నాపూర్ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అయిన పుట్టపర్తిని సతీష్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కన్నాపూర్ ప్రజలకు



ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క ఇంటికి అందే విధంగా కృషి చేస్తానని, ఎవరికి ఏ ఆపద ఉన్న ఒక ఫోన్ కాల్ చేస్తే చాలు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సతీష్ కు, ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులకు,తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో పురాణం సురేష్, జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేష్,జోగినిపల్లి వినోద్,నర్ర పృథ్వి,సాయి పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నాపూర్ యువ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు జ్యోతి విద్యార్థిని

జగిత్యాల టౌన్, డిసెంబర్ 05,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన 3 వ తరగతి విద్యార్థిని అవంతిక 2025 నవంబర్ 30 న మంచిర్యాల జిల్లాలో అస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ లీగ్ లో ఉత్తమ ప్రతిభ చూపించి ఈ నెల 6, 7 వ తేదీలలో సంగారెడ్డి లో జరిగే అస్మిత ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థిని అభినందించి రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎలక్షన్స్ కొరకే ఫ్లాగ్ మార్చ్

మేడిపల్లి డిసెంబర్ 5 ప్రజా జ్యోతి సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలోని



కట్లకుంట,మేడిపల్లి, కొండాపూర్ గ్రామలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల సి.ఐ సురేష్ బాబు మాట్లాడుతూ.ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఒక ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుత గా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని కోరారు.
ఈ మార్చ్ లో ఎస్.ఐ లు శ్రీధర్ రెడ్డి, చిరంజీవి,నవీన్ పోలీస్

## వలస కూలీల పిల్లలను గుర్తించండి

- ప్రతి ఒక్కరిని పాఠశాలలోచేర్పించాలి
- ఇటుక బట్టీల యజమానులు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్ డిసెంబర్ 5( ప్రజా జ్యోతి )
జిల్లావ్యాప్తంగా వలస కూలీలు, కార్మికుల పిల్లలను గుర్తించి వారిని ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.
కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల విద్యాధికారులు, ఇటుక బట్టీలు, పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సాధారణంగా వలస కూలీలు ఎక్కువగా పనిచేసే చోటే వర్క్ సైట్ స్కూళ్లు ప్రారంభిస్తారని తెలిపారు. కానీ పిల్లలకు పాఠశాల వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో వారి కుటుంబాలకు సమీపంగా ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక తరగతిలో బోధిస్తున్నామని అన్నారు.
ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల




పిల్లలను గుర్తించి ఈ బడిలో చేర్పించాలని ఆదేశించారు. వారికి పోషకాహారం, దుస్తులు, పుస్తకాలు అందిస్తామని తెలిపారు. ఇటుక బట్టీల యజమానులు వారి సాయంగా పిల్లలకి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.
గత ఏడాది సుమారు 500 మంది వలస కూలీల పిల్లలను ఈ పాఠశాలల్లో చేర్పించి విద్య అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఏడాది మరింత శ్రద్ధతో ప్రత్యేక పాఠశాలలపై దృష్టి పెట్టాలని అన్నారు.
ప్రత్యేక పాఠశాలల్లో చేరిన వలస కార్మికుల పిల్లలకి ఇంగ్లీషులో బోధించాలని సూచించారు. భవిష్యత్తులో వారికి చదువు పట్ల శ్రద్ధ పెరిగి ఎక్కడికి వెళ్ళినా



చదువుకునే ఉత్సాహం ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. బడి బయట ఉన్న పిల్లలను కూడా గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. ఇప్పటికే 185 మంది పిల్లలను గుర్తించినట్లు విద్యాధికారులు తెలిపారు.
పదవ తరగతి విద్యార్థులపై దృష్టి పెట్టాలి
పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండల విద్యాధికారులను ఆదేశించారు.
కలెక్టరేట్ సమావేశం మందిరంలో మండల విద్యాధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పదవ తరగతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రత్యేక అధికారులు పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్పెషల్ క్లాస్ లను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు.
మండల విద్యాధికారులు వారానికి రెండు సార్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని ఆదేశించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలోని పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో కనీసం 20 మంది పిల్లల నమోదు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని వాటిని విధిగా ఉపయోగించాలని పేర్కొన్నారు. స్నేహిత ఫిర్యాదుల పెట్టెలను ప్రతి పాఠశాలలో తప్పక నిర్వహించాలన్నారు.
ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.a

## శాంతి భద్రతపై దృష్టి పెట్టిన కోరుట్ల పోలీస్

- గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం కట్టుదిట్టమైన భద్రత
- సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు చేస్తే కేసులు తప్పవు
- ప్రశాంత వాతావరణం కోసం ప్రత్యేక చర్యలు
- కోరుట్ల సీఐ సురేష్ బాబు

కోరుట్ల, డిసెంబర్ 05 ప్రజాజ్యోతి
కోరుట్ల మండల పరిధిలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలను ప్రశాంతమైన, స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో నిర్వహించేందుకు కోరుట్ల పోలీసులు, ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాటు పూర్తి చేస్తున్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా, భయభ్రాంతులు లేకుండా వినియో గించుకునేందుకు పరిపాలన యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు



చేపట్టిందని కోరుట్ల సీఐ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ..ఎన్నికల రోజున ఎలాంటి ఇబ్బందులు, గందరగోళం, సమూహ కలహాలు చోటు చేసుకోకుండా అదనపు బలగాలను రంగంలోకి దింపుతున్నామన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రివెన్షన్ చర్యలను చేపట్టి, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా అమలు చేస్తున్నామని చెప్పారు.
– సోషల్ మీడియాపై నిరంతర నిఘా, రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు
ఎన్నికల సమయంలో సోషల్ మీడియా ద్వారా ప్రజలను రెచ్చగొట్టే, అసత్య ప్రచారం చేసే, వివాదాస్పద వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ స్పష్టం చేశారు. గ్రూపుల్లో హింస, ఉద్రిక్తత పెంచే పోస్టులు, ప్రత్యర్థి అభ్యర్థులపై దూషణలు, ఓటర్లను ప్రభావితం చేసే తప్పుడు ప్రచారం లాంటి చర్యలను క్షమించబోమని, అలాంటి పోస్టులపై మాత్రమే కాకుండా ఆ గ్రూపుల అడ్మిన్లపైనా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ సురేష్ బాబు హెచ్చరించారు.
– ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి
ఈ సందర్భంగా కోరుట్ల సీఐ సురేష్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రతి ఓటరు నిస్సంకోచంగా పోలింగ్ స్టేషన్‌కు వెళ్లి ఓటు వేయాలని, గుంపులుగా తిరగడం, వివాదాలు సృష్టించడం, డబ్బు, మద్యం పంపిణీ వంటి వ్యవహారాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
– ప్రశాంత ఎన్నికలే మా లక్ష్యం పోలీసు శాఖ
అధికారుల సమన్వయంతో, గ్రామ స్థాయిలో శాంతి పరిరక్షణ బృందాల ఏర్పాటు, మొబైల్ పార్టీలు, స్ట్రైక్ టీంలు, రాత్రి పహారా, డ్రోన్ల నిఘా వరకు పలు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## తల్లిదండ్రులను కన్న బిడ్డలాగా చూసుకుంటున్న కార్తిక్

జగిత్యాల రూరల్, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి
జగిత్యాల రూరల్ మండలం లింగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన కార్తీక్ తన తల్లిదండ్రులకు ఆరోగ్యం సరిగ్గా లేక అన్నిపనులు చేస్తున్న కార్తీక్ దీన గాధ కార్తీక్ తల్లి మతిస్థిమితం లేక , పక్షవాతంతో బాధపడుతున్న తండ్రి వుండటం వల్ల వారి ఇద్దరిని కంటికి రెప్పలా కపడుకుంటున్నాడు తల్లిదండ్రులకు అన్ని తానై వారిని కపాడుకుంటున్నాడు వివరల్లోకి వెళ్ళితే కార్తీక్ ఒక నిరుపేద కుటుంభం లో జన్మిచి రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో వారికి సేవలు చేస్తున్నాడు
తానూ పెళ్లి చేసుకుంటే వచ్చే అమ్మాయి సేవ చేస్తుందో లేదో అని తను
పెళ్లి చేసుకోకుండా తన తల్లిని తన తండ్రిని కన్న బిడ్డల వలె చూసుకుంటున్న కార్తీక్, ఇతని యొక్క పేదరికం చూసి జగిత్యాల పట్టణానికి చెందిన కొందరు ముందుకు వచ్చి వారికి 2025 డిసెంబర్ 05 శుక్రవారంరోజున మూడు నెలలకు సరిపడే సరుకులు అందజేసినారు
ఈ కార్యక్రమంలో ఎలిమిల్లి సత్తయ్య , బొల్లం



పాపన్న , పుల్లూరి వెంకన్న గారు, శ్రీ పల్లెర్ల రాజేందర్ , వుత్తూరి మారుతి , గుండ నరేష్ , యాంసాని సంతోష్ , రాజేశుని ఈశ్వరయ్య గారు, బోనగిరి జగన్ , నాగమల్ల శ్రీనివాస్ , దాస రామకృష్ణ , బట్టు నవీన్ , మణి సాయి ట్రేడర్స్ , బొడ్ల రమేష్ పాల్గొన్నారు..

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్05, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని 34,35,44 వార్డులకు సంబంధించి 26 లక్షలతో టవర్ నుండి గీతాభవన్ రోడ్డులో చేపట్టనున్న బిటి రోడ్డు అభివృద్ధి పనులకు



శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ ,గోలి శ్రీనివాస్ కమిషనర్ స్పందన,డి ఈ ఆనంద్,ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు ఊటూరి నవీన్,గట్టు సతీష్ మాజీ కౌన్సిలర్, పిట్ట ధర్మరాజు బాలేశంకర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

**- కోనేటి నాగమణి, ఐద్వా జిల్లా కార్యదర్శి**

కరీంనగర్ కలెక్టరేట్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి
దేశవ్యాప్తంగా మహిళలపై వివక్ష, హింస పెరుగుతున్న నేపథ్యంలో మహిళా హక్కుల సాధనకై ఐక్య ఉద్యమాలు అవసరమని ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి అన్నారు. హైదరాబాద్‌లో జరగబోయే ఐద్వా 14వ జాతీయ మహాసభలకు పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ టౌన్‌లో పలు వార్డులలో ప్రచార క్యాంపెయిన్ నిర్వహించారు.
ఈ సందర్భంగా మాట్లాడిన నాగమణి మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో మహిళలను వాడుకుంటూ అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నారు. మహిళలపై ఆగాయిత్యాలు పెరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు" అని విమర్శించారు. మహిళల రక్షణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నిందితులకు శీఘ్ర శిక్షలు విధించాల్సిన అవసరాన్ని



పేర్కొన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా ఐద్వా కృషి చేస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి చేని రోజ లక్ష్మి , రజిని, మానస, సావిత్రి, రాజేశ్వరి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్ధారణ పరీక్షలు వినియోగించుకోవాలి

**-జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్.**

జగిత్యాల టౌన్, డిసెంబర్ 05,ప్రజాజ్యోతి
జగిత్యాల గాంధీనగర్ లోని ఆరోగ్య కేంద్రంలో2025 డిసెంబర్ 05 శుక్రవారం రోజున క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ నిర్ధారణ పరీక్షలను వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా 53 మందికి మొబైల్ ఎక్స్ రే పరీక్షలు చేశారు. మానవులకు ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, జ్వరం, దగ్గు లక్షణాలు వెంటనే పరీక్షలు చేయించుకోవాలి అన్నారు వైద్య పరీక్షలు లో ఒక వేళ వ్యాధి నిర్ధారణ అయితే వాటికి తగ్గేందుకు మందులు వాడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కృష్ణకుమారి, పిఏ ఛ్ఎం వేణుగోపాల్, శ్రీనివాస్, సూపెర్వైసర్ మనకిడి శ్రీనివాస్ రేడియోగ్రాఫర్స్ రాజీవ్, షాబొద్దీన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోతి రాంపూర్ లో అంగన్వాడి శుక్రవారం సభ

**- మహిళా శిశు ఆరోగ్యం, హక్కుల పై అవగాహన కార్యక్రమం**

కరీంనగర్ కలెక్టరేట్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి
కరీంనగర్ అర్బన్ మండలం కోతిరాంపూర్ సెక్టర్ పరిధిలోని కోతిరాంపూర్ 1వ అంగన్వాడీ కేంద్రంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించారు. మహిళల ఆరోగ్యం, పిల్లల పోషణతో పాటు శిశు సంక్షేమంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జరిగిన ఈ సమావేశంలో స్థానిక మహిళలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ, "మహిళల సమస్యలు, ఆరోగ్య సంబంధిత అభ్యర్థనలు, అవసరాలు ఏవైనా శుక్రవారం సభలో నేరుగా తెలియజేయవచ్చు. ప్రభుత్వం, హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ టీములు ప్రత్యక్షంగా పాల్గొనడం వల్ల చాలాసంఖ్యలో సమస్యలు తక్షణమే పరిష్కారం పొందుతున్నాయి" అని తెలిపారు. ప్రతి మహిళ, గర్భిణీ, బాలింత తప్పనిసరిగా శుక్రవారం కార్యక్రమాలకు హాజరు కావాలంటూ సూచించారు.
అంగన్వాడీల్లో చిన్నారుల కోసం ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేట్ పాఠశాల లకు దీటుగా సృజనాత్మకత పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.
ప్రతి కేంద్రంలో ఏర్పాటు చేసిన షుగర్ బోర్డ్ ద్వారా ఆహారంలో చక్కెర మోతాదులపై అవగాహన కల్పించడముతో పిల్లలు, మహిళల్లో ఆరోగ్య చైతన్యం పెరుగుతోందని తెలిపారు.
మెడికల్ ఆఫీసర్ డా. ప్రణవ్ మాట్లాడుతూ, "ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద జిల్లాలోని మహిళలకు సుమారు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇవి లభిస్తున్నందున ప్రతి మహిళ ఈ



అవకాశాన్ని ఉపయోగించుకోవాలి" అని సూచించారు.
కార్యక్రమంలో ఐసీ డి ఎస్ బి.విజయ, బిసి సతీష్, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, ఐసీపీస్ శాంతా, సి హెచ్ ఎల్ మహేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా ఏ ఎన్ ఎం. ఎస్ తదితరులు పాల్గొన్నారు.



## తొగురు మామిడికుంటలో "శుక్రవారం సభ"

చొప్పదండి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మున్సిపల్ పరిధిలోని తొగురుమామిడికుంట అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారం సభ" నిర్వహించారు. ఐసిడిసి సూపర్వైజర్ సంతోషిని మాట్లాడుతూ పిల్లలకు పోషకాహారం ఇవ్వాలని, అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఐసిపిసి కవిత మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన గురించి వివరించారు. పిల్లలపై జరిగే ఆకృత్యాల నివారణపై అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి , కోమల, లావణ్య, మల్లీశ్వరి, ఆశ కార్యకర్త పద్మ తదితరులు పాల్గొన్నారు.

## భగవంతరావునగర్లో విద్యుత్ షార్ట్యాట్ తో పత్తి దగ్ధం

వేములవాడ డిసెంబర్ 5:ప్రజాజ్యోతి
వేములవాడ పట్టణం 26వ వార్డ్ భగవంతరావునగర్లో పెరుగు భారతమ్మ గునఇంటిముందు పెట్టిన పత్తి కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి పత్తి మొత్తం దగ్ధం అయ్యింది పక్కన ఉన్నా కుటుంబంలవారు



వెంటనే వారి బోర్ మోటార్ లనుండి నీరు ఇవ్వగ వడ్ల అనిల్ రాజురి సురేశ్, మారవేని గంగయ్య లు మంటలు అరిపివెసి నారు బాధితురాలు భారతమ్మ ఏడుస్తూ 3లక్షలు పత్తి కాలిపోయినట్లు పేర్కొన్నాది మంటలు అరిపెందుంకు ఫైర్ ఇంజన్ వచ్చి పూర్తిగా మంటలు అర్పివెసినారు.బాధితురాలు 3లక్షలు విలువ అయిన పత్తి కలిపోయింది అని ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది

# రేగళ్ల నామినేషన్ కేంద్రాన్ని, సర్వేలేయన్స్ చెక్ పోస్టును సందర్శించిన ఎస్పీ





కొత్తగూడెం, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి ప్రకారం జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు.రేగళ్ల గ్రామంలోని పంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు,ఎన్నికల అధికారులను నామినేషన్ ప్రక్రియ సరళిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపడుతున్న స్టాటిక్ సర్వేలేయన్స్ చెక్పోస్టును సందర్శించారు. అక్కడ వాహన తనిఖీల వివరాల రిజిస్టర్ ను ఎస్పీ తనిఖీ చేశారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మద్యం, మరే ఇతర వస్తువులను అక్రమ రవాణాకు ప్రయత్నించే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, అట్టి వాహనాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని చెక్పోస్టుల వద్ద నిత్యం వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, లక్ష్మిదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మర్కోడులో అయ్యప్ప ఇరుముడి మహోత్సవం



ఆళ్ళపల్లి.డిసెంబర్5.ప్రజాజ్యోతి ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో పవిత్రమైన శ్రీ సీతారామచంద్ర స్వామి సన్నిధానంలో ఇరుముడి మహోత్సవం శుక్రవారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది. గురు స్వాములు పొదిలా రాము మరియు రణం శేఖర్ స్వామి ఆధ్వర్యంలో ఈ ఇరుముడి కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించబడింది. ఈ విశిష్టమైన ఆధ్యాత్మిక వేడుకలో తాళ్లపల్లి రవి, తాళ్లపల్లి నవీన్, తాళ్లపల్లి శేఖర్, బానోతు నాగేశ్వరావు, వగలబోయిన రాంబాబు, ఆరెళ్ళ లక్ష్మీనారాయణ, రామడుగు నరసింహ చారి, బూర్గ వినయ్ కుమార్, కుర్ర కిరణ్, వగలబోయిన మహేష్, కొమరం వెంకటేష్, పాయం సంతోష్, రామడుగు సాయికిరణ్, గంధసిరి రణదీప్, కొమరం బాబురావు, కొమరం నవీన్. స్వాముల కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తులు అయ్యప్ప నామస్మరణతో ప్రాంగణమంతా భక్తి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమం లో గురుస్వాములు రణం మల్లికార్జున్. శ్రీను. దయాకరచారి. సుబ్బారావు.రమేష్. వీరభద్ర చారి రాజబాబు కృష్ణ హరి కోటేష్ భరత్ గురు స్వాములు పాల్గొన్నారు.

# భద్రాచలం కోర్టు సంచలన తీర్పు

- ఐపీసీ 498ఏ డీపీ యాక్ట్ కేసులో ఐదుగురికి విముక్తి
- నిందితులపై అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలం కేసు కొట్టివేసిన మెజిస్ట్రేట్ శివ నాయక్

భద్రాచలం టౌన్ డిసెంబర్ 5(ప్రజాజ్యోతి) భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు శుక్రవారం ఒక సంచలన తీర్పును వెలువరించింది. సీసీ నెంబరు 342 ఆఫ్ 2017 కేసులో నిందితులైన సూర్య మాధవరావు అలియాస్ రఘు రావు సహా ఐదుగురిపై మోపబడిన అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనందున వారిని నిర్దోషులుగా ప్రకటిస్తూ కేసును కొట్టివేసింది. ఎస్.హెచ్.ఓ., పి.ఎస్. బూర్గంపాడు ఫిర్యాదుపై ఐపీసీ సెక్షన్ 498ఏ (వరకట్న వేధింపులు), వరకట్న నిషేధ చట్టం (డీపీ యాక్ట్), 1961 లోని సెక్షన్లు 3 మరియు 4 కింద ఈ కేసు దాఖలైంది. జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్ సమక్షంలో జరిగిన విచారణలో, ప్రాసిక్యూషన్ తరపున సమర్పించిన సాక్ష్యాధారాలు నిందితులపై మోపబడిన అభియోగాలను సందేహాతీతంగా నిరూపించలేక పోయాయని న్యాయస్థానం స్పష్టం చేసింది. విశ్వసనీయమైన సాక్ష్యాలను కోర్టు ముందు పెట్టడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనందున, నిందితులు చట్టబద్ధంగా నిర్దోషులని ప్రకటిస్తూ, కేసును కొట్టివేస్తున్నట్లు మెజిస్ట్రేట్ ప్రకటించారు. న్యాయవాదులు: నిందితుల తరపున పివి కృష్ణమాచారి పూసాల శ్రీనివాసచారి న్యాయవాదులుగా తమ వాదనలను వినిపించినారు.

# క్రాంతి విద్యాలయం ఆధ్వర్యంలో మాక్ డ్రిల్, అగ్నిప్రమాద అవగాహన కార్యక్రమం



భద్రాచలం టౌన్, డిసెంబర్ 5(ప్రజాజ్యోతి) భద్రాచలంలోని క్రాంతి విద్యాలయంలో శుక్రవారం మాక్ డ్రిల్, అగ్ని ప్రమాద అవగాహన కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ సమతా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా భద్రాచలం ఫైర్ స్టేషన్ అధికారి జి. శ్రీనివాస్ హాజరై విద్యార్థులకు అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వెంటనే అలర్ట్ చేసే పద్ధతులు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ వినియోగ విధానం వంటి అంశాలను తెలియజేశారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు సమయాన్ని వృథా చేయకుండా ఎలా స్పందించాలో, సురక్షితమైన ప్రదేశానికి ఎలా చేరుకోవాలో, చిన్నపాటి అగ్ని ప్రమాదాలను నివారించడానికి అనుసరించాల్సిన సులభమైన పద్ధతులను శ్రీనివాస్ ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. అనంతరం ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించి అత్యవసర పరిస్థితుల్లో ఎలా బయటపడాలో ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఫైర్ సేఫ్టీ పట్ల అవగాహన పెంపొందించడం అత్యంత అవసరం. అగ్నిమాపక శాఖ అందించిన ఈ శిక్షణ వారి భవిష్యత్తుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ లీడింగ్ ఫ్యాకల్టీ బి. కే రామిరెడ్డి ,రాజాబాబు ,ఎల్. శివాజీ, పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర బృందంతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ సర్పంచ్‌గా నామినేషన్



ఇల్లందు, డిసెంబర్ 5, ప్రజాజ్యోతి: పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మండలంలోని మిట్టపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గుగులోత్ నాగార్జున, వార్డు సభ్యులతో కలిసి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. పంచాయతీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ నాగార్జున, వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మిట్టపల్లి ఇంచార్జ్ భోళ్ల సూర్యం, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# 'మానే' ప్యానల్‌కు ఓటేసి భద్రాచలాన్ని కాపాడుకోండి

- ఎమ్మెల్సీ తాతా మధు – భద్రాచలానికి భద్రత కావాలి: బండారు రవికుమార్





భద్రాచలం టౌన్, డిసెంబర్ 5(ప్రజాజ్యోతి) భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి సిపిఎం,జిడిపి, ఆదివాసి జేఏసీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మానే రామకృష్ణను, అలాగే కూటమి వార్డ్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించుకొని భద్రాచలాన్ని కాపాడాలని ఎమ్మెల్సీ తాతా మధు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్యపాటి, ఆదివాసి జేఏసీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన కార్యకర్తల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, బిజెపి కూటమి తరుపున బరిలో నిలిచిన అభ్యర్థుల సంగతి, వారి వ్యాపార, వ్యవహారాల గురించి స్థానికులకు అందరికీ తెలిసిందేనని ఆయన వ్యాఖ్యానించారు. మానే రామకృష్ణ ప్యానెల్ గెలుపు కోసం కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలో ఎవరిని అడిగినా మానే మంచితనం గురించి చెబుతున్నారని ప్రశంసించారు. ఎవరెన్ని పార్టీలు మారినా, ఎన్ని అవతారాలు ఎత్తినా భద్రాచలంలో మానే రామకృష్ణ బీఆర్ఎస్ ని అంటిపెట్టుకొని నాటి ఉద్యమ కాలం నుంచి నేటి వరకు కూడా ప్రజాక్షేత్రంలోనే ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు సీటు రాకపోయినా తెల్లం వెంకట్రావు గెలుపులో మానే కృషిని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చిందని..బీసీలను మభ్యపెడుతూ వారి రిజర్వేషన్ అంశంలో నిలువునా మోసం చేసిందని ఆయన దుయ్యబట్టారు.

**భద్రాచలానికి భద్రత కావాలి : బండారు రవికుమార్**

సర్పంచి అభ్యర్థిగా బరిలో నిలిచిన మానే రామకృష్ణ ఇతర అభ్యర్థులతో ఏ విషయంలో పోల్చి చూసినా ఉత్తముడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ వ్యాఖ్యానించారు. ఆయన విజయం దాదాపు ఖాయమైపోయిందని వెల్లడించారు. అక్రమ వ్యాపారాలు, అక్రమ దందాలకు పాల్పడిన వారు ఎన్నికల్లో పోటీ చేస్తుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. భద్రాచలం సంస్కృతి చాలా గొప్పదని, ఇక్కడి రాజకీయాలు కూడా క్రమశిక్షణాయుతంగా ఉంటాయని అటువంటి ఈ క్షేత్రంలో దుర్మార్గులను ప్రజాక్షేత్రంలోకి రానివద్దని పిలుపునిచ్చారు. గంజాయికి, డ్రగ్స్ కు భద్రాచలం కేంద్రం కాకుండా చూడాలని తెలిపారు. రాజకీయాలకతీతంగా ఆలోచించి బిజెపి,టిడిపి,జనసేన కూటమిని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి వారికి తగు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ముగ్గురు మంత్రులు జిల్లాలో ఉండి కూడా ఈ భద్రాచలానికి చేసింది లేదని ఆయన గుర్తు చేశారు.

**గ్రామాల్లో కేసీఆర్ చేయని పని లేదు: రాకేష్ రెడ్డి**

పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి పనులు చేశారని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి వెల్లడించారు. కెసిఆర్ చేసిన మంచి పనులను గుర్తు చేశారు. పల్లెలు స్వర్గధామంలా మొన్నటి వరకు ఉంటే, రెండేళ్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధ్వాన స్థితిలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకత ఉండటం కాంగ్రెస్ నేతలు నేడు హెల్మెట్లు పెట్టుకొని తిరగాల్సిన గత్యంతరం ఏర్పడిందని ఆయన ఎద్దేవ చేశారు. ఇక్కడి పరిస్థితులను గమనిస్తుంటే మానే గెలుపు దాదాపు ఖాయమైందని ఆయన జోష్యం చెప్పారు. భద్రాచలానికి రాముడు లాంటి రాజే కావాలని అది మానే రామకృష్ణ అని ఆయన వ్యాఖ్యానించారు

**భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంపై కూటమి జెండా ఎగరాలి : గుండు శరత్**

భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంపై కూటమి జెండా ఎగరాలని గోండ్వాన దండకారణ్య పార్టీ రాష్ట్ర నాయకులు గుండు శరత్ పిలుపునిచ్చారు. ఉద్యమ పార్టీల కలయికతో కాంగ్రెస్,బిజెపి తదితర బూర్జువా పార్టీలు కొట్టుకపోవటం ఖాయమని ఆయన దుయ్యబట్టారు. బి.ఆర్ఎస్, సిపిఎం, జిడిపిల మ్యానిఫెస్టో ప్రజల మేనిఫెస్టో అని వ్యాఖ్యానించారు.

**సర్పంచ్ అభ్యర్థిగా మానే దొరకటం మా అదృష్టం : బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావులపల్లి**

భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మా కూటమి తరపున మానే రామకృష్ణ దొరకటం మా అదృష్టం అని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ వెల్లడించారు. ఉద్యోగాన్ని సైతం వదిలిపెట్టుకొని ప్రజాక్షేత్రంలో మానే సేవలను గుర్తు చేశారు. డబ్బే ప్రధానం కాదని, మానే గెలుపును ఆపటం ఎవరి తరం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

**ప్రజల ఆశీర్వదిస్తే పుణ్యక్షేత్రాన్ని తీర్చిదిద్దుతా : మానే రామకృష్ణ**

భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం తాను సర్పంచ్ బరిలో నిలిచానని, ప్రజల ఆశీర్వదించాలని సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ పేర్కొన్నారు. అదేవిధంగా కూటమి అభ్యర్థులను కూడా గెలిపించాలని ఆకాంక్షించారు. భద్రాచలం ప్రజలు ప్రేమ గల వారిని, ఇప్పటికే చాలామంది పెద్దలు, మహిళలు, యువతి, యువకులు తన గెలుపును కోరుకుంటున్నారని, ఇదే విషయాన్ని ప్రచార సందర్భంగా తనకు తెలుపుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ భద్రాచలం మండల కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు ఏజే రమేష్, బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజ్ సునీల్ కుమార్ తదితరులు ప్రసంగించారు.

# పకడ్బందీగా పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు

- పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్‌తో కలిసి పాల్గొన్న సాధారణ ఎన్నికల పరిశీలకులు



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేసామని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ నిర్వహించి మండలాల వారీగా సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు.200 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 1 ఓపిఓ , 201 నుండి 400 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 2 ఓపిఓలు, 401 నుండి 650 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 3 ఓపిఓ లతో బృందాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసామని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించు కునేందుకు 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచడం జరిగిందని, మొదటి విడతకు మొత్తం 1582 బృందాలను సిద్ధం చేశామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామని అన్నారు. మొదటి విడత ఎన్నికలు జరగనున్న 192 గ్రామ పంచాయతీలకు, 1740 వార్డులకు 20 శాతం సిబ్బంది రిజర్వ్ కలిపి 1899 పోలింగ్ అధికారులు, 2321 ఓపిఓ లను నియమించామని తెలిపారు.235 పోలింగ్ కేంద్రాలలో ఉన్న 1740 పోలింగ్ స్టేషన్ లలో మొదటి విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సిబ్బంది సకాలంలో హాజరయ్యే విధంగా చూడాలని ఆదేశించారు.ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నన్ను గెలిపించండి వార్డు అభివృద్ధి చేసి చూపిస్తా

- 16వ వార్డు అభ్యర్థి రత్నం కవిత



భద్రాచలం టౌన్ డిసెంబర్ 5( ప్రజా జ్యోతి ) భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రత్నం కవిత శుక్రవారం 16వ వార్డులో విస్తృత ప్రచారాన్ని సాగించారు. ఈ సందర్భంగా రత్నం కవిత మాట్లాడుతూ ఈలా గుర్తుపై ఓటు వేసి అఖండ విజయంతో గెలుపొందించినట్లయితే వార్డుని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని, సిమెంట్ రోడ్డు లేని వీధిలో నిర్మాణం, వీధిలైట్ల ఏర్పాటు సజావుగా నిర్వహణ డ్రైనేజి వ్యవస్థ లోపాల సవరణ,పరిశుభ్రత-పారిశుద్ధ్యం, అవినీతి ఇందిరమ్మ ఇండ్ల మంజూరులోపేదలకు సంపూర్ణ సహకారం విషయాల్లో సంపూర్ణ సహకారం అందిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అప్పటిదాకాండ మెజారిటీ తోటి గెలిపించాలని రత్నం కవిత కోరుకున్నారు.

# సత్తుపల్లి నుండి బీహెచ్‌ఈఎల్ డైలీ 6 ఏసి సర్వీసులు

- డిపో మేనేజర్ ఊటుకూరి సునీత



సత్తుపల్లి డిసెంబర్05(ప్రజా జ్యోతి) సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుండి బీహెచ్ఈఎల్ ప్రతిరోజు ఆరు ఏసి సర్వీసులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఊటుకూరి సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సత్తుపల్లి నుండి ఏసీ సర్వీసులు ఉదయం ఒకటి రాత్రి ఒకటి మాత్రమే ఉండేవని,అదనంగా నాలుగు సర్వీసులను నడుపుతున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. బీహెచ్ఈఎల్ ఉదయం 7.45, 9.00, 10.00 గంటలకు... రాత్రి 9.00, 9.45, 10.30 గంటలకు ఏసీ బస్సులు ఉన్నట్లు ఆమె వివరించారు. అదేవిధంగా బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లికి ఉదయం 8.00, 9.00, 10.00 గంటలకు... రాత్రి 9.00, 10.00, 11.00 గంటలకు ఏసీ బస్సులు ఉన్నట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ వయా ఎం జి బి ఎస్ ఎస్ ఆర్ నగర్, అమీర్ పేట, కూకట్ పల్లి, మియాపూర్ క్రాస్ రోడ్డు, లింగంపల్లి, ద్వారా బీహెచ్ఈఎల్ వెళుతుంది అని అన్నారు. సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ మరియు బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లి ప్రయాణించే ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ కోరారు.

గంగారం సర్పంచ్ కాంగ్రెస్

# అభ్యర్థిగా కాకర్ల రేవతి నామినేషన్

- అధిష్టానం, పెద్దలు ఆశీస్సులు ఉన్నాయి, గ్రామ ప్రజలు ఆశీర్వదించండి
- కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు గెలుపునిస్తాయి కాకర్ల రేవతి





సత్తుపల్లి డిసెంబర్05(ప్రజా జ్యోతి) స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కాకర్ల రేవతి ని గంగారం గ్రామ పెద్దలు మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆధ్వర్యంలో నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. స్థానిక రింగ్ సెంటర్ నుంచి ర్యాలీతో గ్రామంలోని తిరిగి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా కాకర్ల రేవతి మాట్లాడుతూ గ్రామ పెద్దలు అండదండలు ఉన్నాయి, గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని వేడుకున్నారు. గంగారం అభివృద్ధి కోసం స్వార్థం లేకుండా సేవ చేస్తానని, అధిష్టానం స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలు గ్రామ పెద్దల ఆదేశాలతో,తూచా తప్పకుండా గ్రామ అభివృద్ధికి ఎన్నో నిధులు తీసుకొచ్చి,అభివృద్ధి చేస్తానని ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. గంగారం ఆడబిడ్డగా గెలిపించాలని, ప్రజాసేవకే పరిమితం అవుతానని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో అనేక సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరి మనసులో పథకాలు నిలిచిపోయాయని, అదే స్ఫూర్తితో గంగారాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. నా నామినేషన్ కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, మీ అందరి సహాయ, సహకారాలతో గెలిపించాలని ప్రజలను వేడుకొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి

వెంకటాపురం,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాత్రపురం రైతు వేదిక వద్ద వీరభద్రవరం పంచాయతీ నుండి సోలం చంటి బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్ మాట్లాడుతూ..గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలను అందరూ పాటించాలని సూచించారు.బిజెపి పార్టీ



సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోలం చంటిబాబు గెలిపే లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు పనిచేయాలని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలను మండల ప్రజలకు వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సాధనపల్లి విజయ్ కుమార్,మండల ఉపాధ్యక్షులు తోట సతీష్,సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి,మండల సెక్రెటరీ రామిల్ల రాజు,ఎస్టి మోర్చే ప్రధాన కార్యదర్శి కుంజ నరేంద్ర,రెండవ వార్డు సభ్యులు రాజేశ్వరి,మాటూరు ముత్తయ్య,రామెల్ల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి రిపోర్టర్ రాజేందర్ గుండెపోటుతో మృతి

**-నివాళులర్పించిన టీడబ్ల్యూజేఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**

రంగారెడ్డి,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి) : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెట్రో ఈవినింగ్ దినపత్రిక రిపోర్టర్ తకేలపల్లి రాజేందర్ శుక్రవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన వయసు 42 సంవత్సరాలు. రాజేందర్ కు భార్య, ముగ్గురు చిన్నపిల్లలు.గత ఏడేండ్లు గా రిపోర్టర్ గా పనిచేస్తున్న రాజేందర్‌కు శుక్రవారం తెల్లవారుజామున గుండెనొప్పి రావడం తో చికిత్స కోసం కల్వకుర్తిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, కో కన్వీనర్ పులిపలుపుల ఆనందం, రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యుజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెల సత్యనారాయణ తదితరులు రాజేందర్ స్వగ్రామం గట్టు ఇప్పలపల్లి గ్రామంలోని ఆయన ఇంటికి వెళ్ళి రాజేందర్ బౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో అనారోగ్య సమస్యలతో అనేకమంది జర్నలిస్టులు పిట్టల్లా రాలిపోతున్నారని, అయినా కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల జర్నలిస్టులకు వైద్యం అందక చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి కార్పొరేట్ ప్రైవేటు ఆసుపత్రిలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాజేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ కార్యదర్శి తిరుపతి సభ్యులు సహాయ కార్యదర్శి తూర్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల డబ్బు సహకా బ్యాంకుల కోసమా?

న్యూఢిల్లీ,డిసెంబర్5(ప్రజాజ్యోతి): ఆలయాలకు చెందిన డబ్బును ఇతరత్రా పనులకు వినియోగించరాదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కో-ఆపరేటివ్ బ్యాంకులను రక్షించేందుకు ఉపయోగించొద్దంటూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేరళలో ఓ ఆలయానికి చెందిన సొమ్మును వాపస్ చేయడంలో కో ఆపరేటివ్ బ్యాంకులు తాత్సారం చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ సొమ్ము పూర్తిగా దేవుడికి చెందినదని తేల్చి చెప్పింది. ఆ నిధులను ఆలయ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. సహకార బ్యాంకులకు ఆదాయ వనరుగా లేదా అవి మనుగడ సాగించేందుకు ఆలయ నిధులు ఉపయోగించొద్దని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. కేరళలోని తిరునెల్లి దేవస్థానం చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్లను తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు గతంలో ఆదేశించింది. దీనిని సవాలు చేస్తూ మనాంతవాడి కో-ఆపరేటివ్ అర్బన్ సొసైటీ లిమిటెడ్, తిరునెల్లి సర్వీస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సహా కొన్ని సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌ను విచారిస్తూ న్యాయస్థానం పైవ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా.. మీరు ఆలయ డబ్బును ఉపయోగించి బ్యాంకును రక్షించాలను కుంటున్నారా? కష్టాల్లో ఉన్న ఒక సహకార బ్యాంకులో డబ్బు ఉంచే బదులు, ఎక్కువ వడ్డీ ఇచ్చే జాతీయ బ్యాంకుకు ఆ నిధులను మార్చాలని ఆదేశించడంలో తప్పేముందని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని బ్యాంకుల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఆ వాదనలతో ధర్మాసనం ఏకీభవించలేదు.



# భారత్‌తో బంధం బలోపేతం

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్-రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్-యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

ఘాటు విమర్శలు చేశారు. గత పాలకులు రైతు రుణమాఫీ చేయలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసింది.. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం.. 3 కోట్ల 10 లక్షల మందికి ఈ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు.

పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టు ను కూడా సాధించలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో పర్యటించారు. రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారు. కాకతీయ యూనివర్సిటీ పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయి. తెలంగాణ వస్తే.. సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ జిల్లా ప్రజలు ఆశించారు. కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదు. మీ ఓటునే ఆయుధంగా మార్చి.. గడీల పాలనను కూల్చారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోంది. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారు. ఈ ప్రభుత్వం మాత్రం.. రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోంది. కాంగ్రెస్ వస్తే.. కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక.. రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్‌కు మాత్రమే. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద ఇచ్చాం. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా.. 3.10 కోట్ల మంది లబ్దిదారులకు సన్నబియ్యం ఇస్తున్నాం. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించాం. సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం అని సీఎం అన్నారు. రేవంత్ తో సహా వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. వరంగల్ ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు సీఎం రేవంత్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సంపేటపై వరాల జల్లు కురిపించారు సీఎం రేవంత్. రూ.532.24 కోట్లతో నర్సంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ÷ఔ.82.56 కోట్లతో హన్మకొండ-నర్సంపేట-మహబూబాబాద్ రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.17.28 కోట్లతో నర్సంపేట-పాఖాల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 56.40 కోట్లతో నర్సంపేట నుంచి నెక్కొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 20 కోట్లతో నర్సంపేట పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పేదవాళ్లకు ఇచ్చారు.. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చి పేదల్ని మోసం చేశారు.. పేదల ఆత్మ గౌరవం పెంచేందుకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ కు ఏమేమి ఉన్నాయో వరంగల్ కు కూడా అవే తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మార్చి 31 లోపల వరంగల్ లో ఎయిర్ పోర్టును ప్రారంభించుకుంటామన్నారు. వరంగల్ లో అండర్ డ్రైనేజ్, ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించుకుంటాం.. సౌర విద్యుత్ ని ఉత్పత్తి చేసే బాధ్యతను మహిళలకు అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.



# ఢిల్లీనైనా ఢీ కొడుతా!

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహారావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే ప్రక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూ సేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క, సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణమవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమానులుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు.

ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందన్నారు.

# భారత్, రష్యాల శాంతిమార్గం

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడు పుతిన్ తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్ఠం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

# పుతిన్‌కు రాష్ట్రపతి విందు

మొదటిపేజీ తరువాయి..

లైన్స్‌కు భిన్నంగా శశిథరూర్ ఇటీవల బీజేపీకి దగ్గరవుతున్నారంటూ కాంగ్రెస్ వర్గాల్లో విమర్శలు వెలువడుతున్న క్రమంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. పుతిన్‌కు రాష్ట్రపతి ఇస్తున్న విందుకోసం ఖర్గే, రాహుల్‌కు అహ్వానం అందలేదని కాంగ్రెస్ వర్గాలు ధ్రువీకరించాయి. కీలక దౌత్య ప్రముఖులు హాజరయ్యే కార్యక్రమంలో తమ నేతలకు ఆహ్వానం లేకపోవడంపై ఆ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీనిపై శశిథరూర్ స్పందిస్తూ, తనకు అందిన ఆహ్వానాన్ని గౌరవిస్తానని, ఏ ప్రాతిపదికపై విపక్ష నేతను ఆహ్వానించలేదో తనకు తెలియదని అన్నారు. కాగా, శశిథరూర్‌కు దౌత్య వవహారాల్లో అనుభవం ఉన్నందున ఆయనను ఆహ్వానితుల జాబితాలో చేర్చి ఉండొచ్చని చెబుతున్నారు. అయితే శశిథరూర్ గతంలో ఐక్యరాజ్యసమితి అండర్ సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు నిర్వహించడం, రష్యా అధికారులతో అనుబంధం కారణంగా ఆయనను విందుకు ఆహ్వానించి ఉండొచ్చని తెలుస్తోంది. ఇటీవల ఆపరేషన్ సిందూర్‌పై ప్రపంచ దేశాలకు బ్రీఫింగ్ ఇచ్చేందుకు వెళ్లిన ఎంపీల బృందంలో థరూర్ కూడా ఉన్నారు. ఇటీవల కొన్ని సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా ఆయన వ్యాఖ్యలు చేస్తుండడంతో సొంత పార్టీ నుంచి విమర్శలు వస్తున్నాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967